## థర్డ్ పార్టీలు జోక్యం చేసుకోలేవు

కావేరి నదీ జలాల వివాదంపై సుప్రీం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): కావేరీ జలాల్లో కర్ణాటకకు 70 టీఎంసీల నీటిని అదనంగా కేటాయించాలంటూ ఓ ప్రైవేట్ సొసైటీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. అంతర్రాష్ట్ర నీటి వివాదాల్లో థర్డ్-పార్టీలు లేదా సొసైటీలు జోక్యం చేసుకోలేవని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇలా సొసైటీల పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు

మిగతా 2లో..

# జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## సభ్యత్వానికి భారత్‌కు వీ4 దేశాల మద్దతు

ఐరాస సమావేశం వేళ కీలక పరిణామం

భద్రతామండలిలో సభ్యత్వానికి ముందడుగు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి కీలక మద్దతు లభించింది. సెంట్రల్ యూరప్ ప్రాంతానికి చెందిన నాలుగు దేశాల విసెగ్రాడ్ గ్రూప్-వి4 భారత్ అభ్యర్థిత్వానికి అండగా నిలిచింది. భద్రతా మండలిలో సమూల మార్పులు అవసరమని భారత్ బలంగా వాదిస్తున్న వేళ ఈ

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 197 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు

### భవిష్యత్ అవసరాల దృష్ట్యా సమగ్ర ప్రణాళికలు

### రాష్ట్ర స్ఫూర్తి ఉట్టిపడేలా నిర్మాణాలు చేపట్టాలి

### అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు

### విమానాశ్రయాల నిర్మాణాలపై సీఎం సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, శిల్పకళ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి వంటి చారిత్రక కట్టడాల శిల్ప, వాస్తు కళను పరిశీలించి, వాటి స్ఫూర్తితో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వరంగల్ విమానాశ్రయం డిజైన్ కాకతీయ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్న అభిప్రాయాన్ని సీఎం గతంలోనూ వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో..

## బాధితులకు గ్రీన్ ఛానల్ పరిహారం

- దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం
- ఇందిరమ్మ స్ఫూర్తితో సంక్షేమం వైపు అడుగులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం-1989 అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ కమిటీ భేటీ కావడం ఇదే తొలిసారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో చివరిసారిగా ఈ సమావేశం నిర్వహించారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అత్యాచార ఘటనలపై

మిగతా 2లో..

## జూరాలకు నీళ్లివ్వండి..

- 5 టీఎంసీల నీరు వదలండి
- కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్
- శివకుమార్ సానుకూల స్పందన
- బెంగళూరులో మంత్రులు భేటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న

మిగతా 2లో..

## ఆదిలాబాద్ రిమ్స్ లో ఘోర ప్రమాదం

- ఒక్కసారిగా పేలిన ఏసి రేడియేటర్
- ముగ్గురు నవజాత శిశువుల మృతి
- ఘటన సమయంలో 25 మంది శిశువులు
- ఘటన స్థలానికి రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి
- బాధ్యులపై చర్యలు తీసు కుంటామని హామీ
- అర్ధరాత్రి ఘటనతో ఉలిక్కి పడ్డ జిల్లా వాసులు
- శిశువుల మృతిపై సీఎం రేవం త్ రెడ్డి దిగ్భ్రాంతి
- ఘటనపై సీరియస్, సమగ్ర విచారణకు ఆదేశం



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి): అదిలాబాద్ జిల్లా కేంద్రం లో ని రిమ్స్ ఆస్పత్రిలో రోగుల తో పాటు జిల్లా వాసులు ఒ క్కసారిగా ఉలిక్కిపడ్డారు. అందరూ ప్రశాంతంగా నిద్ర లోకి జారుకున్న తరుణం లో సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఏసీ రేడియేట ర్ షార్ట్ సర్క్యూట్ తో పేలిం ది. ఈ ఘటనలో ఒక నవ జాత శిశువు అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురి పరి స్థితి విషమంగా ఉన్నట్లు ఆ స్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఘటన జరిగిన సమయం లో ఆ గదిలో దాదాపు 25 మంది నవజాత శిశువు లు చికిత్సలు పొందుతున్న ట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించా యి. చికిత్స పొందుతూమం గళవారం ఉదయం మరో ఇ ద్దరు నవజాత శిశువులు మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలిసింది. సి బ్బందిని నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగినట్లు ఆరోపణ లు వ్యక్తం చేస్తున్నారు. అర్ధ రాత్రి జరిగిన ఈ ఘటనతో రోగులు ఒక్కసారిగా

మిగతా 12లో..

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..

- పలు ప్రాంతాల్లో రోడ్లపై చేరిన నీరు
- వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి

మిగతా 2లో..



## ఇరాన్ విమానాలపై ప్రపంచవ్యాప్తంగా ఆంక్షలు

కొత్త నిబంధనలు ప్రకటించిన అమెరికా

నేటి నుంచి ఇరాన్ విమాన సర్వీసులు బంద్!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): పశ్చియాసియా యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌ను దెబ్బతీసేందుకు అగ్రరాజ్యం అమెరికా కొత్త ఎత్తుగడలు వేస్తోంది. దొరికిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని ఇరాన్‌పై ఆంక్షల అస్త్రాలను ప్రయోగిస్తోంది. సెప్టెంబర్ 23 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఇరాన్‌కు చెందిన అన్ని విమానయాన సంస్థల సర్వీసులను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఒకవేళ ఇరాన్

మిగతా 2లో..

## జూరాల సందర్శనకు వెళ్తున్న రాంచందర్‌రావు అరెస్ట్

- జడచర్ల వద్ద నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు
- రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా?
- బీజేపీ నేతా అరెస్టును ఖండించిన బండి సంజయ్



హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): జూరాల ప్రాజెక్టు జల జగడం రాజకీయంగా రసవత్తరంగా మారింది. సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు, పోలీసులకు మధ్య వాగ్వాదాలు చోటుచేసుకోగా, తాజాగా ప్రాజెక్టు సందర్శనకు బీజేపీ పిలుపునివ్వడంతో జడ్చర్ల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

మిగతా 12లో..

## హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధం

- వెంటనే అమెరికా సైనిక ఒత్తిడి తగ్గించాలి
- పోర్టుల దిగ్బంధనం త్వరగా ఎత్తివేయాలి
- అమెరికా ముందు ఇరాన్ కీలక ప్రతిపాదన
- మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ప్రతిపాదన
- ఇరాన్ ప్రకటనతో దిగొచ్చిన చమురు ధరలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి

మిగతా 2లో..

## నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ అరెస్టు

ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అదుపులోకి..

12 చోట్ల సోదాలు జరిపిన ఏసీబీ అధకారులు

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణలో అవినీతిశాఖ అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వాళ్లు, కోట్లాది అక్రమాస్తులు పోగుచేసుకున్న అధికారుల కోసం వేసిన వలలో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్ చిక్కారు. ఆయన లెక్కకు మించి ఆస్తులు కూడబెట్టారని.. భారీ మొత్తంలో సంపద కలిగి ఉన్నట్లుగా వచ్చిన ఆరోపణలతో ఏసీబీ అధికారులు అతని నివాసం, బంధువుల

మిగతా 2లో..

## సౌదీ, హూతీ రెబెల్స్ మధ్య తీవ్ర యుద్ధం

పశ్చిమాసియాలో ముదురుతున్న పోరు

బాబ్ అల్ మండేబ్ మార్కెట్‌పై సౌదీ దాడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతు ఉన్న హూతీ రెబెల్స్ మధ్య ఘర్షణ అంతకంతకూ తీవ్రరూపం దాల్చుతోంది. బాబ్ అల్ మండేబ్ సమీపంలోని ఒక గ్రామంలోని స్థానిక మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని సోమవారం సౌదీ అరేబియా వైమానిక దాడి జరిపిందని హూతీ తిరుగుబాటుదారులు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను

మిగతా 2లో..




# సంపాదకీయం


## యూపీ విభజనకు అడుగులు!!

అవును మీరు వింటున్నది నిజం కావొచ్చేమో!! అది కూడా అతి దగ్గర సమయంలో.. నిజంగా నేటి దేశ రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరికీ అర్థం కావు. అధికార పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఎలా పడితే అలా హామీలు ఇస్తూ పబ్బం గడుపుకుంటారు. అలంటి కోవలోకి వస్తోంది ఉత్తర ప్రదేశ్ పరిస్థితి. దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ ను కేంద్రం విభజించబోతోందా ? రాష్ట్రంలో కుల గణన తర్వాత మారబోతున్న రాజకీయ పరిస్థితుల్ని ముందుగానే అంచనా వేసి ఈ నిర్ణయం తీసుకోబోతోందా ? కేంద్రంలో సమీకరణాలకు కీలకంగా ఉన్న యూపీలో గత లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీకి పట్టు తప్పిందా లేక విభజనతో మరింత పట్టు చిక్కుతుందని ఆశిస్తుందా ? ఎన్డీయే మిత్రపక్ష నేత ఓపీ రాజ్ భర్ కు ప్రధాని మోడీ ఇచ్చిన సంకేతం చూస్తే కొత్త చర్చలు తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుతం చేపడుతున్న కుల గణన తర్వాత ఉత్తరప్రదేశ్‌ను నాలుగు భాగాలుగా విభజిస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చినట్లు ఎన్డీయే మిత్రపక్షం ఎస్బీఎస్పీ అధినేత ఓం ప్రకాష్ రాజ్‌భర్ తెలిపారు. ఈ విభజనను 27 శాతం రిజర్వేషన్ల అంశంతో ముడిపెట్టిన రాజ్‌భర్.. కొత్తగా ఏర్పడే పూర్వాంచల్ రాష్ట్రానికి ఒక రాజ్‌భర్ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. దీంతో విభజనపై కేంద్రం, బీజేపీ కసరత్తు చేస్తున్నట్లు అర్థమవుతోంది. చిన్న రాష్ట్రాల ఏర్పాటే తమ విధానమని చెప్పుకునే బీజేపీ, యూపీ కంటే ఎన్నో చిన్న రాష్ట్రాల్ని ముక్కలు ముక్కలుగా విభజించిన బీజేపీ, ఉత్తర్ ప్రదేశ్ ను మాత్రం విభజించేందుకు ఇప్పటివరకూ మొగ్గు చూపలేదు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న అయోధ్య చుట్టూ సాగిన బీజేపీ రాజకీయాలు సుస్థిరం కావాలంటే విభజన అనవసరమని ఇంతవరకూ భావించింది. కానీ గత లోక్ సభ ఎన్నికల్లో యాదవ్-ముస్లిం ఓటు బ్యాంక్ సాయంతో ఎస్పీ-కాంగ్రెస్ తమను దెబ్బకొట్టడం, తాము నిర్మించిన అయోధ్య పరిధిలోకి వచ్చే ఫైజాబాద్ లోక్ సభ సీటులో సైతం ఓటమి పాలవ్వడంతో బీజేపీ పునరాలోచనలో పడక తప్పలేదు. వాస్తవానికి ఉత్తరప్రదేశ్ విభజన డిమాండ్ చాలా కాలంగా రాజకీయ అంశంగా ఉంది. గతంలో బీఎస్పీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మాయావతి దీన్ని బలంగా సమర్థించారు. పూర్వాంచల్, బుందేల్‌ఖండ్, అవధ్ ప్రదేశ్, పశ్చిమ్ ప్రదేశ్‌లుగా యూపీని విభజించేందుకు ఆమె ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నం ముందుకు సాగలేదు. కానీ ఇప్పుడు వచ్చే ఏడాది జరిగే యూపీ ఎన్నికల నేపథ్యంలో రాజ్‌భర్ ప్రధాని మోడీ చెప్పారంటూ చేసిన ఈ ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది గత ఎన్నికల సమయంలో రాష్ట్ర విభజన కోసం వచ్చిన డిమాండ్లను గుర్తుచేస్తోంది. మరోవైపు యూపీలో ఇప్పటికిప్పుడు లోక్ సభ ఎన్నికలు జరిగితే అధికార బీజేపీ కంటే విపక్ష ఇండియా కూటమికే ఆధిక్యం దక్కబోతున్నట్లు ఈ సర్వే తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నట్లు ఆగస్టులో నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే తెలిపింది. దేశంలోనే అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ కూటమి కంటే ప్రతిపక్ష ఇండియా కూటమికే ఎక్కువ మంది ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. ఈ ఏడాది జనవరి నెల అంచనాలతో పోలిస్తే అధికార కూటమికి ఇది ఒక పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. యూపీలోని మొత్తం 80 లోక్‌సభ స్థానాల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి ఏకంగా 41 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని ఈ సర్వే స్పష్టం చేసింది. అదే సమయంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ 38 స్థానాలకే పరిమితం కానుంది. ఓట్ల శాతం పరంగా చూస్తే ఎన్‌డీఏకు 42 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, గత జనవరితో పోలిస్తే ఇది ఐదు శాతం మేర పడిపోయింది. జూలై 1 నుంచి ఆగస్టు 25 మధ్య దాదాపు 25 వేల మందికి పైగా ఓటర్ల నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలను సేకరించి ఈ సర్వే నిర్వహించారు. ఇందులో యూపీ రాజకీయాలలో చోటుచేసుకున్న ఈ అనూహ్య మార్పునకు పలు కీలక అంశాలు కారణంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకొచ్చిన నూతన నిబంధనలు విద్యా రంగంలో తీవ్ర ఆందోళనలకు దారితీశాయి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఇబ్బందులు పాత మండల్ కమిషన్ రోజులను గుర్తుచేస్తున్నాయని తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు అయోధ్య రామాలయ నిధుల వివాదం కూడా మోదీ, యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాల ప్రతిష్ఠను కొంత మేర దెబ్బతీసిందని సర్వే నివేదిక వెల్లడించింది. ఇదే ట్రెండ్ కొనసాగితే మాత్రం వచ్చే ఏడాది ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గడ్డుకాలం తప్పదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఏది ఏమైనా చిన్న రాష్ట్రాల ఏర్పాటు వలన పాలన సౌలభ్యంగా ఉంటుంది కాని రాజకీయ నాయకులు వారి అవసరాలకోసం చేసే హామీలు వాటి అమలు కొంత ఇబ్బంది పెట్టేవిగా ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ఈ ఊహాగానాలకు వచ్చే ఎన్నికల్లో ఎ విధంగా ముగింపు వస్తుందనేది వేచిచూడాలి.

## సౌదీ, హూతీ రెబెల్స్ మధ్య తీవ్ర యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

రిలీజ్ చేశారు. ఆ వీడియోలో జనంతో కిక్కిరిసిన మార్కెట్‌పై క్షిపణి పడినట్లు కనిపిస్తోంది. ఈ దాడికి సంబంధించిన వీడియోపై సెప్టెంబర్ 21వ తేదీ మధ్యాహ్నం 12.14 గంటల సమయం నమోదై ఉంది. ఈ వీడియోను అన్సార్ అల్లా (హూతీల అధికారిక పేరు) మీడియా కార్యాలయం విడుదల చేసింది. అయితే సౌదీ వైమానిక దాడుల్లో ఎంతమంది మరణించారనే దానిపై హూతీలు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. మరోవైపు, హూతీలతో పోరు విషయంలో యెమెన్ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాయం కోరింది. హూతీలు 1990వ దశకం నుంచి యెమెన్‌లో చురుకుగా ఉన్న ఒక సాయుధ తిరుగుబాటు దళం. వారు 2014లో యెమెన్ రాజధాని నగరం సనాతో సహా ఉత్తర, పశ్చిమ యెమెన్‌లోని చాలా ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. అయితే యెమెన్‌లో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వం ఉంది. ఈ ప్రభుత్వానికి రషద్ అల్-అలీమీ నాయకత్వం వహిస్తున్నారు. హూతీలతో పోరు నేపథ్యంలో రషద్ అల్-అలీమీ ఆదివారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణలో హూతీలకు వ్యతిరేకంగా తమకు అండగా ఉండాలని ట్రంప్‌ను కోరారు. అయితే ట్రంప్ సైనిక మద్దతు ఇస్తామని రషద్‌కు హామీ ఇవ్వలేదని అంతర్జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. అయితే ఇరాన్ మద్దతుదారులైన హూతీలు సౌదీ అరేబియాపై పోరులో వెనక్కి తగ్గడం లేదు. దీంతో సౌదీ యువరాజు తీవ్ర ఆందోళన చెందారు. ఇజ్రాయెల్‌తో ఇరాన్, అమెరికాలు చేస్తున్న యుద్ధానికి ఆయన ప్రధాన మద్దతుదారుగా నిలిచారు. అందుకే హూతీలపై పోరు విషయంలో మిత్ర దేశమైన అమెరికా సాయాన్ని సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ కోరారు. ఆయనే స్వయంగా ట్రంప్‌నకు ఫోన్ చేసి అత్యవసర సైనిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే సౌదీ, హూతీల మధ్య జరుగుతున్న పోరులో జోక్యం చేసుకోవడం ట్రంప్‌నకు ఇష్టం లేదని సమాచారం. సౌదీ అరేబియాతో భీకరు పోరు జరుగుతున్న నేపథ్యంలో హూతీ రెబెల్స్ ఆదివారం కీలక ప్రకటన చేశారు. ఎర్ర సముద్రంలో అమెరికా నౌకలను లక్ష్యంగా చేసుకోబోమని చెప్పారు. ఈ విషయంలో ఇప్పటికే అగ్రరాజ్యంతో చర్చలు జరిపినట్లు హూతీల పొలిటికల్ విభాగం సభ్యుడు మొహమ్మద్ అల్ బుఖైతీ తెలిపారు. ఇతర దేశాల నౌకల జోలికి కూడా వెళ్లబోమని ప్రకటించారు. సౌదీని మినహాయిస్తే ఈ ఎర్ర సముద్రంలో మరే ఇతర దేశాల నౌకలను లక్ష్యంగా చేసుకోలేదు, ఇకపై చేసుకోబోమని స్పష్టం చేశారు. ఇతర దేశాలు తమకు వ్యతిరేకంగా సౌదీ అరేబియాతో చేతులు కలపనంత వరకూ తాము ఎవరి జోలికీ వెళ్లమని మొహమ్మద్ అల్ బుఖైతీ అన్నారు. లేదంటే ఘర్షణను విస్తరించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఎర్ర సముద్రాన్ని ఏడెన్ గల్ఫ్‌ను కలిపే కీలక సముద్ర మార్గమైన బాబ్ అల్ మండేబ్ జలసంధిని మూసివేయాలని అనుకోవట్లేదని చెప్పారు. యెమెన్ సహా ప్రతి ఒక్కరికీ జలసంధిలో నౌకాయాన స్వేచ్ఛను కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల మార్పు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పు తదితర అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న సీఎం.. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించి, వాటిని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండటంతో పాటు సమీపంలోని ప్రధాన రహదారులతో అనుసంధానమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాఖలు విడివిడిగా పనులు చేపట్టడం వల్ల సమన్వయ లోపంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, ఆర్‌అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా చర్చించాలని సూచించారు. అన్ని పనులను ఏకకాలంలో చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయాల మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సిన పరిస్థితి ఉంటే.. విమానాశ్రయ ప్రాంగణంలో లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి నీటి ప్రవాహాలను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. డిజైన్లలో పలు మార్పులను కూడా సూచించారు. ఇప్పటికే వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ పూర్తయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదిలాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల టెర్మినల్‌తో పాటు కార్గో, ఎంఆర్‌ఓ, హ్యాంగర్ వంటి సదుపాయాల ఏర్పాటుపైనా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. సమీక్షా సమావేశంలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, ఆర్‌అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు గ్రీన్ ఛానల్ పరిహారం

మొదటిపేజీ తరువాయి..

మానవీయ కోణంలో స్పందిస్తున్నామని, బాధితులకు ఇచ్చే నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా వెంటనే గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఈ చట్టం అమలు తీరు, నమోదైన కేసులు, దర్యాప్తు, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసం, చట్టంపై అవగాహన, ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అట్టడుగు వర్గాలకు సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరాగాంధీ 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించారని, ఆమె స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం గుర్తుచేశారు. బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు చదువుతున్న 27.5 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 3 కోట్ల 48 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, తద్వారా దళిత, గిరిజన వర్గాలకు నాణ్యమైన భోజనం అందుతోందని చెప్పారు. చదువు మాత్రమే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే అసలు సమస్యలు పరిష్కారం కావని ఉద్ఘాటించారు. పిల్లలను చదువుతో పాటు క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీదని, మీకోసమే పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..

మొదటిపేజీ తరువాయి..

అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సహాయక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

ఇళ్లలో మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఒకటి రెండు కాదు మొత్తం మూడు జిల్లాల్లో 12 చోట్ల ఏసీబీ బృందాలు అక్రమాస్తుల చిట్టా బయటకు లాగుతున్నారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. ఎంత ఆస్తులు కలిగి ఉన్నారనే దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తెలంగాణలో అవినీతి సొమ్ముకు అలవాటు పడిన అధికారుల చిట్టా రోజు రోజుకు పెరుగుతోంది. వైట్ కాలర్ ముసుగులో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడి అందినంత సొమ్ము పోగుచేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు అధికారులు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్ ని కూడా ఇవే ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు లక్ష్మీ భాస్కర్ నివాసం, బంధువుల సోదాలు నిర్వహిస్తున్నారు. మూడు జిల్లాల్లో 12 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. లక్ష్మీభాస్కర్‌పై గతంలో కూడా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిమ్స్ ఆసుపత్రిలో ఏసీబీ సోదాలు జరగడం ఇదే మొదటసారి. లక్ష్మీ భాస్కర్‌పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నిమ్స్ ఆసుపత్రి నియామకాల్లో స్కిల్డ్, అన్ స్కిల్డ్ ఉద్యోగాల పేరుతో 90 పోస్టుల భర్తీ విషయంలో భారీగా ముడుపులు తీసుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలతోనే ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. తనపై మీడియాలో వార్తలు రావడంతో లక్ష్మీ భాస్కర్ నిమ్స్‌లో మీడియాకు అనుమతి ఇవ్వొద్దంటూ సూపరింటెండెంట్‌కి లేఖ రాసినట్లుగా తెలుస్తోంది. అయితే ఈయన ఇప్పటి వరకు ఎన్ని అక్రమాస్తులు కూడబెట్టారు..? ఇందులో ఎంత మంది ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఉన్నారనే విషయాన్ని ఏసీబీ రాబడుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తంలో ఇదే తరహాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్‌లో పరికరాల కొనుగోళ్లలో భారీ అక్రమాలకు పాల్పడిన మాజీ డైరెక్టర్ చింతకుంట దేవికారాణి కూడా ఇదే తరహాలో భారీగా అవినీతికి పాల్పడ్డారు. అప్పట్లో ఆమె వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. వందల కోట్ల అక్రమాస్తులు కూడబెట్టినట్లుగా తేల్చారు ఏసీబీ అధికారులు.

## తెలంగాణాలో సర్ భయాందోళనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతున్న విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ కొనసాగుతున్న వేళ తెలంగాణాలో సర్ లో భాగంగా ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులకు ప్రజల నుండి స్పందన కరువైంది. సర్ కు ఎస్ సర్ అనాల్సిన ఓటర్లు నో సర్ అంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో స్పందించని 43 లక్షల మందికి పైగా ఓటర్లకు తుది జాబితాలో చోటు దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. వీరి ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉంది.. గడువులోగా హాజరు కాని వారు రీషెడ్యూల్ ద్వారా దరఖాస్తు చేసుకుని విచారణకు రావాల్సి ఉంటుంది. లేకుంటే ఆ ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించగా, 82 లక్షల మందికి అందాయి. వీరిలో 43.98 లక్షల మంది 53 శాతం అంటే సగానికి పైగా ఓటర్లు గడువులోగా గుర్తింపు పత్రాలతో హాజరు కాలేదు. 38 లక్షల మంది విచారణకు వచ్చి, వారిలో 27.44 లక్షల మంది పత్రాలు చూపి ఓటు నిలబెట్టుకోగలిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కూడా 66 వేల మందికి నోటీసులివ్వగా, 96 శాతం మంది స్పందించలేదు. దీంతో సీఎం నియోజకవర్గంలో మరోమారు రీ షెడ్యూల్ ద్వారా విచారణకు హాజరు కావాలి. లేదంటే ఆ ఓట్లు పోయే ప్రమాదం లేకపోలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 19.47 లక్షల మంది ఓటర్లు విచారణకు హాజరు కాలేదు. కుత్బుల్లాపూర్‌లో 2.48 లక్షలు, శేరిలింగంపల్లిలో 2.10 లక్షలు మంది విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నియోజకవర్గాల్లో నోటీసులు అందుకున్న వారు నియోజకవర్గాల్లో ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.ఓటర్ల అనాసక్తికి కారణాలు ఎన్నో. తల్లిదండ్రుల గుర్తింపు కార్డులు కూడా తీసుకురావాలని చెప్పడం, బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లకుండా ఫోన్ చేయడం, వలస వెళ్లిన వారు అందుబాటులో లేకపోవడం వంటివి ప్రధానమైనవి. కొన్ని చోట్ల రెండు మూడు గుర్తింపు పత్రాలు అడుగుతున్నారు.

## జూరాలకు నీళ్లివ్వండి..

మొదటిపేజీ తరువాయి..

వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు. జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు. జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

మరోవైపు జూరాల జలాల సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇప్పటికే కర్ణాటక సీఎంతో మాట్లాడామని తెలిపారు. కర్ణాటకకు వెళ్లి నీటి విడుదలపై చర్చలు జరుపుతామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కర్ణాటకకు లేఖ రాసిన విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ ధర్నాకు దిగిందని, రాజకీయ లబ్ధి కోసమే ఈ ధర్నాలు చేస్తుందని విమర్శించింది. జూరాల ప్రాజెక్టులో కనీసం 3 టీఎంసీల నీటిని తాగునీటి కోసం నిల్వ ఉండాలని మంత్రి జూపల్లి తెలిపారు. రైతులకు నీళ్లు విడుదల చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే ప్రస్తుతం జూరాలలో తాగునీటి అవసరాలకు మించి సాగునీటికి సరిపడిన నీళు లేదన్నారు. ఈ విషయాలు తెలిసి కూడా బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆందోళనలు చేస్తోందన్నారు.రైతులు ఈ పరిస్థితికి రావడానికి బీఆర్ఎస్ కారణమని జూపల్లి అన్నారు. ఐదు, ఆరు టీఎంసీల నీటితో ఐదు లక్షల ఎకరాల సాగు ఎలా సాధ్యమవుతుందో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టులో కేవలం 5, 6 టీఎంసీలే అందుబాటులో ఉన్నాయని, అక్కడ సుమారు నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అవసరమన్నారు. గతంలో కృష్ణా జలాల్లో కేవలం 33 శాతం మాత్రమే వినియోగించగా, ప్రస్తుతం 45 శాతానికి పెరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం కాళ్లు పట్టుకోవాలని బీఆర్ఎస్ అంటోందని, మన రైతుల కోసం కాళ్లు మొక్కితే తప్పేముందని ప్రశ్నించారు. జూరాల జలాలపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. రేపు నీళ్లు వస్తున్నాయని బీఆర్ఎస్‌కు తెలిసి, ఇవాళ హడావుడి మొదలుపెట్టారన్నారు. రైతులను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తుందన్నారు. పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎల్‌నినో పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు ఇవ్వాలే తప్ప, అవసరాన్ని అవకాశంగా వాడుకోవద్దని జూపల్లి మండిపడ్డారు.

## హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం. అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు. హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది. హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి.

## థర్డ్ పార్టీలు జోక్యం చేసుకోలేవు

మొదటిపేజీ తరువాయి..

ముగియవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే చట్టపరంగా పోరాడుతున్నాయన్న కోర్టు రెండు రాష్ట్రాల నదీ జలాల వివాదంలో ప్రైవేట్ సొసైటీలకు స్థానం లేదని తేల్చి చెప్పింది. నదీ జలాల కేటాయింపులపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే హక్కు ఉంటుదని పునరుద్ఘాటించింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కావేరి కేసుల నేపథ్యంలో కొత్త వ్యాజ్యాలకు తావులేదంటూ పిటిషన్ కొట్టేసింది. ఇదిలా ఉండగా, కావేరీ నీటి విడుదలపై కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టుకు తన వాదనను వినిపించింది. ఆగస్టు 31 నాటికి తమిళనాడుకు నిర్దేశించిన పరిమాణం కంటే ఎక్కువ నీటిని విడుదల చేసినట్లు కర్ణాటక తెలిపింది. కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (సీడబ్ల్యూఎంఏ) ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ, తమిళనాడు వైపు 9,000 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని కొనసాగిస్తున్నామని వెల్లడించింది. ఆగస్టు 25న సీడబ్ల్యూఎంఏ కీలక నిర్ణయం తీసుకుంది. కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ (సీడబ్ల్యూఆర్సీ) చేసిన సిఫార్సును సమర్థిస్తూ, తమిళనాడుకు 15 రోజుల పాటు 9,000 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని కర్ణాటక నిర్ధారించాలని ఆదేశించింది. బిలిగుండ్లులో ఈ ప్రవాహాన్ని కొనసాగించాలని సూచించింది. ఈ నిర్ణయం సీడబ్ల్యూఎంఏ 56వ సమావేశంలో తీసుకున్నారు. అయితే కర్ణాటక నుంచి నీటి విడుదల విషయంలో తమకు రావాల్సిన వాటాలో లోటు ఏర్పడిందని తమిళనాడు ప్రభుత్వం చెబుతోంది. సీడబ్ల్యూఎంఏ దృష్టికి నీటి బకాయిల అంశాన్ని తీసుకెళ్లినా, ఆ విషయంలో ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు వెలువడలేదని తమిళనాడు తరఫు న్యాయవాదులు గత విచారణలో తెలిపారు. కావేరీ జలాల విడుదలపై తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వర్షాభావ పరిస్థితుల్లో తమకు రావాల్సిన నీటి వాటా అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో కర్ణాటక నుంచి తక్షణమే నీటిని విడుదల చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఆగస్టు 25న సుప్రీంకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి, తన నీటి విడుదలకు సంబంధించిన ఫిర్యాదును సీడబ్ల్యూఎంఏ ముందు ప్రస్తావించుకోవచ్చని సూచించింది. ఆ తర్వాత సీడబ్ల్యూఎంఏ సమావేశమై 9,000 క్యూసెక్కుల ప్రవాహాన్ని 15 రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కూడా కావేరీ నీటి పంపిణీ అంశంపై రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. సెప్టెంబరు 18న తమిళనాడు ప్రభుత్వం మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించి కర్ణాటక నుంచి తమకు రావాల్సిన నీటి వాటాను విడుదల చేయాలని కోరింది. మేట్టూరు రిజర్వాయర్‌లో పరిమిత నీటి నిల్వ మాత్రమే ఉందని, అది సుమారు 30 రోజులకు సరిపడే స్థాయిలో ఉందని రాష్ట్రం పేర్కొంది. టిష్ పాలనా కాలంలోనే కావేరి వివాదం మూలాలు ఉన్నాయి. 1892లో, తరువాత 1924లో అప్పటి మైసూర్ సంస్థానం, మద్రాస్ ప్రెసిడెన్సీ మధ్య రెండు కీలక ఒప్పందాలు జరిగాయి. దాని ప్రకారం దిగువన ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ సాగునీటి అవసరాలకు ప్రాధాన్యం లభించిందని, ఎగువున ఉన్న మైసూర్ అభివృద్ధికి పరిమితులు విధించారని కర్ణాటక వాదిస్తోంది. కావేరీ నదీజలాల వివాదాన్ని పరిష్కారించడం కోసం 1990లో కేంద్ర ప్రభుత్వం కావేరి జల వివాద ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 17 ఏళ్ల విచారణ అనంతరం 2007లో ట్రిబ్యునల్ తుది నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే దీనిపై ఇరు రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కేసు సుప్రీంకోర్టుకు చేరింది. 2018లో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. అంతర్రాష్ట్ర నదులు ఏ ఒక్క రాష్ట్రానికీ చెందినవి కావని, అవి జాతీయ వనరులని స్పష్టం చేసింది. సాధారణ సంవత్సరాల్లో నీటి పంపిణీపై మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, తీవ్ర కరవు పరిస్థితుల్లో నీటిని ఏ ప్రమాణాలతో పంచుకోవాలనే విషయంలో ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి రావడం లేదు.

## సభ్యత్వానికి భారత్‌కు వీ4 దేశాల మద్దతు

మొదటిపేజీ తరువాయి..

పరిణామం దౌత్యపరంగా సరికొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఈ అంశంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. అమెరికాలోని న్యూయార్క్‌లో ఐరాస 81వ సర్వప్రతినిధి సభ జరుగుతున్న వేళ తొలిసారిగా ఎ4- భారత్ విదేశాంగ మంత్రులు సమావేశమయ్యారు. ఈ భేటీలో హంగేరీ, పోలాండ్, స్లోవేకియా, చెక్ రిపబ్లిక్ దేశాలు భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత స్థానం కల్పించాలనే డిమాండ్‌కు ముక్తకంఠంతో మద్దతు పలికాయి. గ్లోబల్ సౌత్‌లో కీలక భాగమైన భారత్, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్ అని, భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా భారత్‌కు సీటు దక్కాల్సిందేనని స్లోవేకియా విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని కొత్త చారిత్రాత్మక సందర్భంగా అభివర్ణించిన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రాజకీయ, ఆర్థిక, రక్షణ, సాంకేతిక, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని 5 దేశాలు నిర్ణయించినట్లు వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటైన భద్రతా మండలి స్వరూపం 2026 నాటి భౌగోళిక రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టడం లేదని భారత్ బలంగా వాదిస్తోంది. ప్రస్తుతం భద్రతా మండలిలో ఐదు శాశ్వత దేశాలుగా అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ ఉండగా, పది తాత్కాలిక సభ్య దేశాలు ఉన్నాయి. శాశ్వత సభ్య దేశాలకు వీటో అధికారం ఉంటుంది. 1945లో ఐరాస ఏర్పాటైనప్పుడు ఆసియా, ఆఫ్రికాలోని చాలా దేశాలు వలస పాలనలోనే ఉన్నాయి. ఇప్పుడు ఐరాసలో 193 సభ్య దేశాలు ఉన్నప్పటికీ, భద్రతా మండలి శాశ్వత సభ్యత్వంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పటివరకు 8 సార్లు తాత్కాలిక సభ్యదేశంగా సేవలందించిన భారత్ తన జనాభా, ఆర్థిక బలం, ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు అందిస్తున్న సహకారం ఆధారంగా శాశ్వత సభ్యత్వానికి తమకు వందశాతం అర్హత ఉందని స్పష్టం చేస్తోంది. భారత్ వాదనను +4లో మిగతా దేశాలైన బ్రెజిల్, జర్మనీ, జపాన్ కూడా గట్టిగా సమర్థిస్తున్నాయి. 80 ఏళ్లుగా భద్రతా మండలి కూర్పు మారలేదని, ఆఫ్రికా, ఆసియా-పసిఫిక్, లాటిన్ అమెరికా ప్రాంతాలకు శాశ్వత ప్రాతినిధ్యం కల్పించాలని 2026 ఫిబ్రవరిలో +4 దేశాలు డిమాండ్ చేశాయి.

## పొన్కల్‌లో భీష్మ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం





**మామడ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** పొన్కల్ గ్రామంలో భీష్మ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యువత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తి భావంతో అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

కార్యక్రమం విజయవంతం కావడంలో భీష్మ గంగపుత్ర యూత్ సభ్యులు, గ్రామ యువత, భక్తులు సహకరించారు.

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్‌లో పర్యటించి, స్వల్ప విరామం కొరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా.క్రిస్టియానా జె.చోంగ్తూ లకు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్



ఛాంబర్‌లో అధికారులతో మంత్రి సమావేశమయ్యి, వివిధ అంశాలపై చర్చించారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## ఈ నెల 23న ప్రభుత్వ టేకు కలప బహిరంగ వేలం




**జన్నారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జన్నారం ప్రభుత్వ కలప డిపోలో ఈ నెల 23 న టేకు కలప బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ వేలంలో మొత్తం 182 కలప లాట్లు అందుబాటులో ఉందని, ఇందులో 45.449 ఘనపు మీటర్ల కలప ఉంది. ఇందులో టేకు 45 జవ్, టేకుయేతర (గ్రే) కలప 3.4 సెంటీమీటర్లు విక్రయానికి ఉంచనున్నట్లు తెలిపారు. మన ప్రాంతానికి చెందిన నాణ్యమైన టేకు కలపను తక్కువ ధరకు కొనుగోలు చేసుకునే అరుదైన అవకాశమని, నిర్మాణ పనులు, ఫర్నిచర్ తయారీ, కలప ఆధారిత పరిశ్రమల అవసరాల కోసం కలప కొనుగోలు చేయదలచిన వ్యాపారులు, కొనుగోలుదారులు మరియు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా

# యోగా ప్రాముఖ్యతపై అవగాహన





**మామడ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** పొన్కల్ ఆయుర్వేద డిస్పెన్సరీ స్థాయిలో 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా యోగా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవచ్చని వివరించారు. రోజువారీ జీవితంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి సాధనలను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చని సూచించారు. ఆయుర్వేదం, యోగా రెండూ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని కార్యక్రమంలో సూచించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సాయి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు యోగ పై ప్రాముఖ్యతను వివరించారు.

అలాగే యోగా ట్రైనర్ యుగేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు ఆసనాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో హోమియో పతి మెడికల్ ఆఫీసర్ సంతోషిని, యోగ ట్రైనర్ యుగంధర్, నరసవ్వ, సిబ్బంది మౌనిక, మరియు బీజేవైఎం నిర్మల్ జిల్లా మీడియా కన్వీనర్ ఎలిగేటి వంశీకృష్ణ నేతతో పాటు శ్రీ సాయి మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు , యువతి యువకులు పాల్గొన్నారు.

# నిగ్వా గ్రామస్తులకు తగిన సహాయం





**గడ్డెన్న వాగు ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిగ్వా గ్రామస్తులకు తగిన సహాయం అందిస్తాం - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) :**
కుభీర్ మండలం నిగ్వా గ్రామంలో గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు వీలైనంత తొందరగా సహాయం అందిస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కుభీర్ మండలంలోని నిగ్వా గ్రామంలో గడ్డం వాగు ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి ప్రాధాన్యత ఇస్తామని చేశారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ నిలిచిపోయిన విషయాన్ని గుర్తించి, అన్ని రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ప్రాజెక్టు బాధితుల పునరావాసం కోసం కేటాయించాల్సి ఉన్న 26 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా సర్వే నంబర్ల భూములను పరిశీలించి, సాంకేతిక, రెవెన్యూ పరమైన చిక్కులను త్వరితగతిన పరిష్కరించి భూ పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తిచేసి లబ్ధిదారులకు భూములు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల పరిశీలన పూర్తికాగానే తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితుల ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో అక్కడి స్థానికులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్, గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో నూతనంగా బోర్‌వెల్స్ వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ఆలయంలో కలెక్టర్ పూజలు నిర్వహించారు.

ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

- 140 మంది విద్యార్థులకు నలుగురు టీచర్లే.. విద్యాబోధనకు ఆటంకం
- ఇద్దరు యూపీఎస్, ఒక ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలి
- డీఈఓకు అంకుశాపూర్ సర్పంచ్ టేకం గంగారం వినతి





**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :**
ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామంలోని తెలిగూడ యూపీఎస్ పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ టేకం గంగారం సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, పాఠశాలలో ఉన్న సిబ్బంది వివరాలను పరిశీలించారు. పాఠశాలలో ప్రస్తుతం 140 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారి సంఖ్యకు అనుగుణంగా మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు అవసరం ఉన్నప్పటికీ కేవలం నలుగురు ఉపా ధ్యాయులతోనే పాఠశాల కొనసాగుతోందని సర్పంచ్ తెలిపారు. ఉపా ధ్యాయుల కొరత కారణంగా తరగతుల నిర్వహణ, విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధన అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొ న్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రస్తు తం ఉన్న సిబ్బందిపై కూడా అదనపు బోధనా భారం పడు తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని టేకం గంగారం అన్నారు. ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకుని ఇద్దరు యూపీఎస్ ఉపాధ్యాయులు, ఒక ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిని తక్షణమే నియ మించాలని కోరారు. ఈ మేరకు జిల్లా విద్యా శాఖాధికారికి లేఖ ద్వారా వినతిపత్రం సమ ర్పించినట్లు తెలిపారు. పాఠశాలలో అవసరమైన స్థాయిలో ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచితే విద్యార్థులకు పాఠ్యాంశాలపై మెరుగైన అవగాహన కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచే అవకాశం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల చదువులు ప్రభావితం కాకుండా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి వీలైనంత త్వరగా అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. పిల్లల భవిష్యత్తుకు విద్య ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనా సిబ్బందిని కేటాయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మీ, జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ మర్రి బాలమల్లు, దుర్గం మనీషా, వీవో గోపి, పోల్కర్ సుశీల, వీవో ఓబీ దుర్గ హోక్టు తదితరులు పాల్గొన్నారు.

## పొన్కల్ ఉపకేంద్రం నిర్వహణపై నిర్లక్ష్య ఆరోపణలు

**శని, బుధవారాల్లో మాత్రమే తెరుచుకుంటున్న వైద్య ఉపకేంద్రం**



**మామడ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** పొన్కల్ గ్రామ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించాల్సిన పొన్కల్ ఆరోగ్య ఉపకేంద్రం వారంలో కేవలం శని, బుధవారాల్లో మాత్రమే తెరుచుకుంటోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మిగిలిన రోజుల్లో ఉపకేంద్రం మూసివుండటంతో అత్యవ సర వైద్య అవసరాల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొంటున్నారు. ఉపకేంద్రంలో విధులు నిర్వహిం చాల్సిన ఏఎన్ఎంలు విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా? అనే అంశంపై వైద్యశాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఉపకేంద్రం పనితీరుపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సిబ్బంది హాజరు, సేవల నిర్వహణపై వివరాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలకంగా ఉండటంతో, పొన్కల్ ఉపకేంద్రం ప్రతిరోజూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. శాఖ ఉన్నతాధికారులు స్పం దించి సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన



**నేరడిగొండ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మండలంలోని తేజాపూర్–1 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైభవంగా అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోషణ మాసం' (పోషకాహార మాసోత్సవాలు) కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ గర్భవతులకు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతను మరియు అందులోని పోషకాల వివరాలను సమగ్రంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భీమాబాయి, ఆయా ప్రియాంకతో పాటు పలువురు గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కొక్కిరాల విశ్వప్రసాద్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకుడు ఇప్ప రమేష్**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**
రెబ్బెన మండలం పులికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇప్ప రమేష్ మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కొక్కిరాల విశ్వప్రసాద్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఇప్ప రమేష్‌తో పాటు పలువురు నాయకులు గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజల పక్షాన నిలబడే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. విశ్వప్రసాద్‌కు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ముందుగా కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకున్నారు. విశ్వప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. శాల్వతో సన్మానించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇప్ప రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు కొక్కిరాల విశ్వప్రసాద్ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే రాబోయే రోజుల్లో పులికుంట గ్రామంతో పాటు రెబ్బెన మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని కొక్కిరాల విశ్వప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొక్కిరాల విశ్వప్రసాద్ జన్మదిన వేడుకలు

**ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు ఇప్ప రమేష్**





**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** రెబ్బెన మండలం పులికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇప్ప రమేష్ మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇప్ప రమేష్ ప్రత్యేకంగా కొక్కిరాల విశ్వప్రసాద్‌కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ముందుగా కేక్‌ను కట్ చేసి కొక్కిరాల విశ్వప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఇప్ప రమేష్‌తో పాటు పలువురు నాయకులు విశ్వప్రసాద్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**ఇప్ప రమేష్ ప్రత్యేక శుభాకాంక్షలు :** ఈ సందర్భంగా ఇప్ప రమేష్ మాట్లాడుతూ.. కొక్కిరాల విశ్వప్రసాద్‌కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి విశ్వప్రసాద్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వారికి అవసరమైన సమయంలో ప్రోత్సాహం అందించడం ఆయనలోని నాయకత్వ లక్షణాలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు విశ్వప్రసాద్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఇప్ప రమేష్ పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలను భాగస్వాములను చేస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు.

**పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి :** గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఇప్ప రమేష్ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పులికుంట గ్రామంతో పాటు రెబ్బెన మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు ముందుండాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. విశ్వప్రసాద్‌కు మరిన్ని ఉన్నత అవకాశాలు రావాలని ఆకాంక్ష

కొక్కిరాల విశ్వప్రసాద్‌కు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించా లని ఇప్ప రమేష్ ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుకున్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా సందడి నెలకొంది. అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని విశ్వప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు, యువకులు, కార్యకర్తలు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

**కేక్ కట్ చేసి సంబరాలు :** ఇప్ప రమేష్ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొక్కిరాల విశ్వప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి ఆయనను ఘనంగా అభినందించారు. పార్టీ నాయకత్వంలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల హద్దులను పక్కాగా గుర్తించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు
### పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అవకాశం

గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, చిన్న కుంటలు,చెరువులు,రిజర్వాయర్లు తదితర జల వనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ మధుమోహన్,జిల్లా ఇన్‌చార్జి అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డితో కలిసి జిల్లా స్థాయి చిత్తడి నేలల సంరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జల వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,వాటి విస్తీర్ణం,హద్దులు, ఇతర వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.జిల్లాలో 101 చిత్తడి నేలలను గుర్తించామని,వాటి సరిహద్దులను క్షేత్రస్థాయిలో కొలిచి రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉందన్నారు.ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాల్లో రీసర్వే పనులు కొనసాగుతున్నందున,ఆ పరిధిలో చిత్తడి నేలలు ఉంటే వాటి గుర్తింపు,సర్వే ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు.చిత్తడి నేలల పరిధిలో నివసించే ప్రజలతో గ్రామసభలు నిర్వహించి,వారి అభ్యంతరాలు,సూచనలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల సమన్వయంతో సర్వే,హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ప్రతి జల వనరును క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి,వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు.సంబంధిత శాఖల జిల్లా అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు.చిత్తడి నేలల సంరక్షణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు,అవసరమైన ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసరావు,నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు,సర్వే ఏడీ నూకరాజు,డీపీఓ శ్రీకాంత్,మత్స్యశాఖ అధికారి షకీలా భాను, ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వీజ్ అహ్మద్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూరాల నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితా తిరుపతయ్య

గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న రైతుల పంటలను కాపాడేందుకు జూరాల డ్యామ్ (ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు) నుంచి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,టీజీఎస్‌జీడ ◌సీఎఫ్ఎల్ చైర్మన్ సరితా తిరుపతయ్య జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిసి వినతి



పత్రం సమర్పించారు.గద్వాల ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయిందని,భూగర్భ జలాలు కూడా అడుగంటడంతో రైతులు పంటలకు అవసరమైన సాగునీటిని అందించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె వినతిలో పేర్కొన్నారు.ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నందున సకాలంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని జూరాల డ్యామ్ నుంచి అవసరమైన నీటిని సాగునీటి కోసం విడుదల చేయడానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.నీటి విడుదల,పంపిణీలో రైతుల అవసరాలకు ప్రాధాన్యత కల్పించి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జూరాల నీరు అందితే ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాల పంటలను కాపాడటంతో పాటు అనేక రైతు కుటుంబాల జీవనోపాధిని రక్షించవచ్చని సరితా తిరుపతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,సర్పంచ్‌లు,మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచాలి

### ★ ప్రైమరీ స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి సురేష్

మల్దకల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమర్థవంతంగా కృషి చేయాలని మండల విద్యాధికారి జి.సురేష్ సూచించారు.మల్దకల్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన ప్రమాణాల మెరుగుదల,విద్యా కార్యక్రమాల అమలుపై ఉపాధ్యాయు



లతో సమీక్ష నిర్వహించారు.ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్),ఎస్ఏ-1 పరీక్షలు,రిమీడియల్ టీచింగ్,పరఖ్-2024 ఫలితాల విశ్లేషణ,ప్యానెల్ రివ్యూ,టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్,పాఠ్య ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు.మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.ఎఫ్ఏ-1,ఎఫ్ఏ-2 పరీక్షల ఫలితాలను విశ్లేషించి విద్యార్థుల అభ్యసన లోపాలను గుర్తించాలని,అవసరమైన వారికి రిమీడియల్ టీచింగ్ ద్వారా ప్రత్యేక సహాయం అందించాలని సూచించారు.కాంప్లెక్స్ నోడల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం కొనసాగింది.విద్యార్థుల ప్రగతిని నిరంతరం సమీక్షిస్తూ,ఉపాధ్యాయులు ముందుగానే పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసుకుని బోధనను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.పరఖ్-2024 ఫలితాలను విశ్లేషించడంతో పాటు ప్యానెల్ రివ్యూ ద్వారా పాఠశాలల విద్యా ప్రమాణాలను సమీక్షించి,అవసరమైన మెరుగుదల చర్యలపై చర్చించారు.సమావేశంలో ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ టీమ్ సభ్యులు జయమ్మ,అంజనేయులు,రిసోర్స్ పర్సన్లు రాఘవేంద్ర,కిషోర్,సీఆర్పీ పరమన్న,కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి: రైతులు,బిఆర్ఎస్ పోరాటంతో దిగొచ్చిన ప్రభుత్వం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు వరప్రదాయనిగా పేరుగాంచిన జూరాల ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్న త్రాగునీటి కోసమని సాకుతో రైతులకు సాగునీరు అందించకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మండిపడ్డారు.

మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లాలో జూరాల జలాశయంపై ఆధారపడి ఎంతోమంది రైతులు సాగుచేసిన వరి పంటలు ప్రస్తుతం పొట్టదశకు చేరుతున్న సమయంలో సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గురువారం మఖ్తల్ నియోజకవర్గ రైతులు సాగునీటి కోసం జూరాల డ్యాం వద్ద పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనకు బిఆర్ఎస్ నేతలతో కలిసి మద్దతు తెలిపి జూరాల ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు ఎందుకు విడుదల చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ కు అక్రమంగా నీటిని తరలిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ జూరాల ప్రాజెక్టులో నీరున్నా కూడా రైతులకు సాగునీరు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పాలమూరు కరువు జిల్లాల్లో లక్షలాది భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు జూరాల ప్రాజెక్టును నిర్మించారని, తాగునీటి అవసరాల కోసమని సాగుకు ఎందుకు నీటిని విడుదల చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం




రాంమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు., జూరాల ప్రాజెక్టు కింద సాగులో ఉన్న రైతుల పంటలు కాపాడేందుకు తమ ఆందోళనతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. రైతుల కోసం తాము ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు ఎందుకోసం నిర్మించారో తెలియని పరిస్థితిలో రాష్ట్ర మంత్రులు ఉన్నారని, సాగునీటి కోసం నిర్మించిన జూరాల ప్రాజెక్టు కింద దాదాపు లక్షలాది ఎకరాల్లో వరి సాగు చేసుకున్న పంట మధ్యస్థ దశలో ఉన్నప్పుడు నీటిని విడుదల చేయకపోవడంతో జూరాల ప్రాజెక్టు కింద పంటలు సాగు చేసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం చేతికొస్తున్న పంటలను కాపాడాలని వెళ్లిన రైతులకు మద్దతు తెలిపిన రాజకీయ నాయకులను పోలీసులతో నియంత్రించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో ఆరు టీఎంసీలకు పైబడి నీళ్లు నిల్వ ఉన్నా, ఇంకా వర్షాకాలం ముగియక ముందే తాగునీటి పేరుతో నీటిని నియంత్రించడం తగదని ఆయన అన్నారు. పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే ఉన్నా, అత్యవసర సమయంలో నీటిని తీసుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చేతకాదని ఆయన ఎద్దేవా చేశారు. కృష్ణా నదికి వరద వచ్చినప్పుడు నియోజకవర్గంలో ఉన్న నూట ముప్పై ఆరు చెరువులను నింపి ఉంటే ప్రస్తుతం సాగునీటికి ఇబ్బంది ఉండేది కాదని, దానితోపాటు వేసవికాలంలో తాగునీటికి ఇబ్బంది ఉండేది కాదని తమ ప్రభుత్వ పాలనలో చెరువులన్నీ నింపిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. రైతులకు సాగునీరు అందించకపోవడంతో రైతులపై ప్రభుత్వం చూపుతున్న కపట ప్రేమ బయటపడింది అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో సాగునీరు కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితి కేసీఆర్ తీసుకురాలేదని,అన్నివేళలా సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం నింపామన్నారు. కెసిఆర్ నాయకత్వంలో మఖ్తల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను నింపి ఈ ప్రాంత రైతులకు సాగునీరు కష్టాలు రాకుండా చూసామన్నారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా మంత్రులు,కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకై నిర్మించిన జూరాల ప్రాజెక్టు కింద సాగులో ఉన్న పంటలకు నీటిని వదిలి రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

ఇటి మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సర్పంచులు గాల్ రెడ్డి, శ్రావణ్, రామలింగం, అభిరామ్, ఈశ్వర్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు ఆన్లైన్ రుసుము చెల్లించాలి

**రవాణా శాఖ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**రికార్డులు, సిబ్బంది హాజరు పరిశీలన**
**దరఖాస్తుదారులతో నేరుగా వివరాల సేకరణ,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి బ్యూరో): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం, మల్కాపూర్ గేట్ సమీపంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్, అక్కడి పరిపాలనా వ్యవహారాలు, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరును





స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ సందర్శించి, ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు, దరఖాస్తుల వివరాలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించారు. సిబ్బంది విధులకు సకాలంలో హాజరై, సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను అనవసరంగా వేచి ఉండేలా చేయకుండా, వారి దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయానికి వచ్చిన ఓ దరఖాస్తుదారుడితో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న తేదీ, దరఖాస్తు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, రుసుముల చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు.

ఆన్‌లైన్‌లో నిర్దేశించిన దరఖాస్తు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నారా? అదనంగా ఎలాంటి డబ్బులు చెల్లించాల్సి వస్తుందా? దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయింది? దరఖాస్తు ప్రక్రియలో అధికారులు లేదా సిబ్బంది నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? వంటి అంశాలను దరఖాస్తుదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి, సేవలను సులభతరం చేయాలని పేర్కొన్నారు. రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరు ప్రజలకు అందించే సేవల ఆధారంగానే అంచనా వేయబడుతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, సిబ్బంది హాజరు, ప్రజలకు సేవలందించే విధానం వంటి అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట.. జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక వైద్య శిబిరాలతో ధ్రువీకరణ ప్రక్రియ సులభతరం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ★ అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువపత్రాలు

గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): అర్హులైన దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు మంజూరు





చేసేందుకు ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.దివ్యాంగులు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గద్వాలలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద మానసిక వైకల్యం ఉన్న దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక మెగా సదరం శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు,అధికారులతో మాట్లాడి శిబిరం నిర్వహణపై పలు సూచనలు చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,మానసిక వైకల్యానికి సంబంధించిన కేసులను మానసిక వైద్య నిపుణులు ప్రత్యేకంగా పరీక్షించి,అర్హతను నిర్ధారించిన అనంతరం సదరం ధ్రువపత్రాలు జారీ చేస్తారని తెలిపారు.మానసిక వైకల్యానికి సంబంధం లేని



ఇతర ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారిని జనరల్ మెడిసిన్ విభాగానికి రిఫర్ చేసి, సంబంధిత వైద్యులు పరీక్షించిన అనంతరం నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

పక్షవాతం,ఇతర శారీరక అనారోగ్య సమస్యలకు మానసిక వైకల్య ధ్రువపత్రం జారీ చేయడం సాధ్యం కాదని,అలాంటి వారు సంబంధిత వైద్య విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.ప్రతి కేసును సంబంధిత వైద్యులు పూర్తిగా పరిశీలించిన అనంతరం మాత్రమే ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని స్పష్టం చేశారు.శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టోకెన్ నంబర్లు కేటాయించి,సీరియల్ నంబర్ ప్రకారం వైద్య పరీక్షలకు పంపించాలని అధికారులను ఆదేశించారు.అందుబాటులో ఉన్న స్లాట్లకు అనుగుణంగా లబ్ధిదారులను క్రమబద్ధీకరించి,రద్దీ లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. మానసిక వైకల్యానికి సంబంధించిన వారు మాత్రమే సంబంధిత విభాగంలో నమోదు చేసుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు.ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న 92 మంది దివ్యాంగుల్లో 58 మంది చిన్నారులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 23వ,తేదీన కూడా ప్రత్యేక సదరం శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కలెక్టర్ పర్యటనలో డీఆర్డీఓ ముషాహిదా బేగం,డీపీఎం అరుణ,ఏపీఎం భీమన్న, వైద్యులు డా.హేమలత,డా.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆపదమిత్ర విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం ముగింపు

ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 22: వేడుకలు 10వ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ బీచుపల్లిలో,తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఆపదమిత్ర –





విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మల మరియు 10వ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ బి. ఆదినారాయణ హాజరై వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఏడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో ఎన్ఎస్ఎస్, భారత్ స్కౌట్స్ గైడ్స్,నెహ్రూ యువ కేంద్ర సంఘటన్‌కు చెందిన మొత్తం 91 మంది వాలంటీర్లకు ప్రథమ చికిత్స,సి పి ఆర్ అగ్నిప్రమాదాల నివారణ,రక్షణ మరియు తరలింపు చర్యలు,తాడు ఎక్కడం–దిగడం, ర్యాపెల్లింగ్,రివర్ క్రాసింగ్ తదితర అంశాల్లో సైద్ధాంతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలను అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా వినియోగించి, తమ భద్రతనుకాపాడుకుంటూనే బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.విపత్తు సంభవించినప్పుడు అత్యవసర సేవలు చేరుకునే లోపు వాలంటీర్లు బాధితులకు ప్రాథమిక సహాయం,రక్షణ మరియు సహాయక చర్యలుఅందించడంలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు.అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వాలంటీర్లకు జిల్లా రెవెన్యూ అధికారి మరియు బెటాలియన్ కమాండెంట్ చేతుల మీదుగా పాల్గొన్న ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ ఎం.పార్థసారథి రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, రాజేశం, లక్ష్మణ్ బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ కాంగ్రెస్‌లో చేరికల జోరు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన మహ్మద్ నిహాజ్, నవాజ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సి డబ్ల్యూ సి సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి,



డిసిసి అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ, వార్డు స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సి డబ్ల్యూ సి సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలు, విధానాలపై విశ్వాసంతో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాసుల రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, కార్పొరేటర్లు ఉమర్ కోత్వాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.43 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** పెద్దమ్మగడ్డ కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.1.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మగడ్డ ప్రాంతానికి గతంలో సరైన అభివృద్ధి జరగలేదన్నారు. స్థానిక ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అందుబాటులోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులతో ఇప్పటికే చర్చించినట్లు చెప్పారు. హెల్త్ సెంటర్‌తో పాటు పెద్దమ్మగడ్డలో రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు ప్రతిపాదనను పరిశీలించి, అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ పెద్దమ్మగడ్డను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కంచి పీఠాధిపతులకు పరకాల ఎమ్మెల్యే ఆహ్వానం

### కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఆశీస్సులు కోరిన ఎమ్మెల్యే రేవూరి..



**పరకాల సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులకు కంచి కామకోటి పీఠాధిపతుల ఆశీస్సులు పొందేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ కాంచీపురంలోని కంచి కామకోటి పీఠాన్ని సందర్శించారు. శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో మహారాజ గోపురాలు, ప్రాకార మండపం, మాడవీధుల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసిన నేపథ్యంలో పీఠాధిపతుల ఆశీస్సులు పొందేందుకు వారు కంచికి వెళ్లారు. అలాగే కార్తీక మాసంలో ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక ఉత్సవాలకు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారిని పరకాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు ఆశీస్సులు అందజేసి, పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, ఉత్సవాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించినట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

## రోగుల సహాయకుల కోసం ఉచిత వసతి గృహం ప్రారంభం..


### హనుమకొండలో షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, బంధువుల కోసం నిర్మించిన ఉచిత వసతి గృహాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మెప్మా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో షెల్టర్ ఫర్ పేషెంట్స్ అటెండెంట్స్‌ను ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో వచ్చే బంధువులు బయట చెట్ల కింద, రోడ్లపై నిద్రించాల్సిన పరిస్థితి లేకుండా ఈ వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇక్కడ ఉచితంగా బస చేసేందుకు వసతితో పాటు స్నానపు గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులు, రోగుల సహాయకులకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా డే-ఎన్‌యూఎల్‌ఎం పథకం కింద ఈ షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య, వెటర్నరీ హాస్పిటల్ ఆర్‌ఎం మోలు, పీపీపీ యూనిట్, బ్లడ్ బ్యాంక్, మదర్ మిల్క్ బ్యాంక్ సిబ్బంది, రోగుల సహాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కందుకూరు సోమయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

### - మాజీ సర్పంచ్ భువనగిరి ఎల్లయ్య



**రాయపర్తి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామమునకు చెందిన కందుకూరి సోమయ్య ఆరోగ్యంతో సోమవారం రాత్రి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాట్రపల్లి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, సూర్య పత్రిక మండల రిపోర్టర్ గిర్క సురేష్ మొర్రి రాజేందర్, చిదిమిళ్ల అశోక్. డాక్టర్ శీను. పిండిపోలు బిక్షపతి. చిట్యాల సత్తయ్య వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు త్వరగా ప్రారంభించాలి





**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**పరకాల సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** పరకాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన ఆసుపత్రిని సందర్శించిన ఆమె.. వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, వైద్య సేవల ఏర్పాట్లను పరిశీలించారు. ఆసుపత్రిలో రేడియాలజీ, లేబర్ రూములు, బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ఓపీ బ్లాక్, నియోనాటల్ కేర్ యూనిట్, ఐసోలేషన్ వార్డులు, ఐసీటీసీ క్లినికల్ సేవల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే పీడియాట్రిక్, యాంటీనేటల్, పోస్ట్‌నేటల్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, ఆప్తాల్మాలజీ, జనరల్ మెడిసిన్, పాథాలజీ విభాగాలతో పాటు పురుషులు, మహిళల వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, జనరల్ సర్జరీ వార్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, సంబంధిత అధికారులను ఆయా విభాగాల ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పాత ఆసుపత్రిలోని అన్ని విభాగాలను నూతన భవనంలోకి తరలించి ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు ఆక్సిజన్ పైప్‌లైన్ పనులను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, టీజీఎంఎస్‌ఐడీసీ ఈఈ నందు పటేల్, పరకాల ఆర్డీవో డీఎస్. వెంకన్న, తహసీల్దార్ విజయలక్ష్మి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### గణపతి నవరాత్రి ఉత్సవాలలో

## మహిళలకు డీజే బాక్స్‌లు పంపిణి

### చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంల**



**వరంగల్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్థానిక మహిళా సభ్యుల విన్నపం మేరకు, గత సంవత్సరం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు మహిళలకు డీజే బాక్స్(సౌండ్ సిస్టం)ను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ డీజే బాక్స్ లను పంపిణి చేసిన వారిలో రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, పుల్ల ఎల్లగౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, దేశగాని ఉపేందర్, ఐత రవి స్థానిక సర్పంచ్ గద్దం సమ్మయ్య, ఉప సర్పంచ్ బొంద్యాలు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగాల సుధాకర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ చేల్లోజు వెంకన్న మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, పెద్దాపురం పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, వార్డ్ నెంబర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది వినాయక మండపాల వద్ద అన్నదానం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో, వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తి భావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతూ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పాపని రాజు (డిష్ రాజు) ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని తొమ్మిది వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని అందించారు. వినాయకుని దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహారం అందించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాపని రాజు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని భక్తులకు తన వంతు సేవగా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి, సేవా భావంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## భూసర్వేతో భూములకు శాశ్వత రక్షణ

**జయగిరిలో గ్రామసభలో జాయింట్ కలెక్టర్ ఎస్.రవి**



**హసన్‌పర్తి, సెప్టెంబరు 22 (ప్రజాజ్యోతి) :** భూదార్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూసర్వేతో భూముల సరిహద్దులు, విస్తీర్ణం శాశ్వతంగా నమోదు అవుతాయని జాయింట్ కలెక్టర్ ఎస్.రవి తెలిపారు. హసన్‌పర్తి మం డలం జయగిరి గ్రామంలో మంగళవారం సర్పంచి తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. గతంలో కొలతల గొలుసులు, సంప్రదాయ పద్ధతులతో భూములను కొలిచేవారని, ప్రస్తుతం ఉపగ్రహ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత కచ్చితత్వంతో భూసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే సమయంలో రైతులు తమ ఆధీనంలో ఉన్న వాస్తవ భూమి వివరాలను మాత్రమే చూపించాలని సూచించారు. పట్టాదారు పుస్తకంలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి వివరాలు సరిపోలేలా చూసుకోవాల న్నారు. ఉపగ్రహ సాంకేతికతతో ఒకసారి భూమి సరిహద్దులు నిర్ధారించిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన రికార్డులు ఏర్పడతాయని వివరించారు.

**ప్రభుత్వ భూములూ నమోదు :** ముందుగా గ్రామ పొలిమేరలను గుర్తించి, గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, గుట్టలు, భూసీలింగ్ భూములు, దేవాలయ భూములను కూడా సర్వేలో నమోదు చేస్తామని జేసీ తెలిపారు. అనంతరం పట్టా భూములను సర్వే చేస్తామన్నారు. భూమిని సాగు చేస్తున్న వ్యక్తి మాత్రమే ఆ భూమి తనదని చూపించడం సరికాదన్నారు. అన్నదమ్ముల మధ్య ఉన్న పంచాయతీలు, ఇతరుల భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న సందర్భాల్లో వాస్తవ యాజమాన్యం, ఆధీనంలోని భూమి వివరాలనే నమోదు చేయాలని సూచించారు. తప్పుడు వివరాలు చూపితే భవిష్యత్తులో వివాదాలతో పాటు నేరపరమైన కేసులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

**ప్రతి భూభాగానికి ప్రత్యేక పటం :** ఒకే సర్వే నంబరులో అనేక చిన్న భూభాగాలు ఏర్పడిన నేపథ్యంలో సర్వే సమయంలో ప్రతి రైతు ఆధీనంలో ఉన్న భూమికి ప్రత్యేక భూభాగ పటం రూపొందిస్తామని తెలిపారు. వ్యక్తికి ఆధార్ సంఖ్య ఉన్నట్లే భూమికి భూదార్ సంఖ్య కేటాయించే విధానం ఉంటుందన్నారు. దీనివల్ల భూమి వివరాలు, సరిహద్దులు, విస్తీర్ణానికి సంబంధించి స్పష్టమైన డిజిటల్ రికార్డు ఏర్పడుతుందని వివరించారు. దాదాపు వందేళ్ల తర్వాత ఇంత విస్తృత స్థాయిలో భూసర్వే జరుగుతోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ సూచించారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో 95 నుంచి 98 శాతం వరకు భూ రికార్డులు సక్రమంగానే ఉన్నాయని, మిగిలిన కొద్దిపాటి వివాదాలను కూడా సర్వే ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.

**రైతులు సహకరించాలి :** సర్వే బృందాలు గ్రామానికి వచ్చినప్పుడు రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. సర్వే పూర్తయిన అనంతరం కొత్త పట్టాదారు పుస్తకాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు. సంబంధిత నోటీసుల దశకు చేరుకునేలోపు పెండింగ్ దరఖాస్తులు, చిన్నపాటి వివాదాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో రెండు కొలత పరికరాలతో సర్వేను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ సర్వే నంబరు నుంచి సర్వే ప్రారంభించనున్నారో ముందుగానే సంబంధిత రైతులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.

**బతుకమ్మ స్థలాన్ని పరిశీలించాలని ఆదేశం :** భూదార్ సర్వేపై రైతులకు ఉన్న సందేహాలను గ్రామసభలో నివృత్తి చేస్తామని జేసీ తెలిపారు. అనంతరం గ్రామస్థులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో తరతరాలుగా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుకుంటున్న స్థలం కబ్జాకు గురైందని వివరించారు. గ్రామ ప్రజల సాంప్రదాయ హక్కులకు భంగం కలగకుండా స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వనిత, ఉపసర్పంచి అరుణ్, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### గణనాథుని సేవలో అల్లూరి యూత్, ప్రెస్ క్లబ్..

## వందలాది భక్తులకు అన్న ప్రసాదం





**పర్వతగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని అల్లూరి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అల్లూరి యూత్, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, అల్లూరి యూత్ అధ్యక్షుడు నాగుల రాజు, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదరకోళ్ల నాగరాజుతో పాటు యూత్ సభ్యులు, ప్రెస్ క్లబ్ పాలకవర్గ సభ్యుల సమక్షంలో అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు గణనాథుడిని దర్శించుకుని పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన మహా అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనుమాన్ల దేవేందర్, భూక్య ప్రవీణ్, అల్లూరి యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ గణనాథునికి 51 రకాల నైవేద్యాలు..



**పరకాల సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదర్శనగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణనాథునికి 51 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ-2026 నిబంధనలపై విద్యార్థులకు అవగాహన అవసరం

### - ఎంపీడీవో పాక శ్రీనివాసులు



**రాయపర్తి, సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 పై ప్రతి ఒక్కరూ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పాక శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/హాస్టల్ ప్రాంగణంలో ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, తడి, పొడి చెత్తను ఇళ్ల వద్దే వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడం వంటి అంశాల్లో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రస్తుత సెలవుల సమయంలో విద్యార్థులు తమ గ్రామాల్లోని ప్రజలకు, కుటుంబ సభ్యులకు ఘన వ్యర్థాల నియమాలు--2026 పై అవగాహన కల్పించి పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ ప్రిన్సిపాల్ సరిత, మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) కూచన ప్రకాశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకుబ్ నాయక్, ఉపాధ్యాయులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి ఐహెచ్ఐపిపై అవగాహన..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** ప్రైవేట్ క్లినిక్‌లు, సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బందికి ఐహెచ్ఐపి పోర్టల్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐడీఓసి కాంప్లెక్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐహెచ్ఐపి పోర్టల్‌లో పి-ఫామ్, ఎల్-ఫామ్‌కు లాగిన్ విధానం, వివిధ వ్యాధుల వివరాలను నమోదు చేసే పద్ధతి, వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. వ్యాధుల వివరాలను సకాలంలో పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అధికారులు సూచించారు. వ్యాధుల పర్యవేక్షణ, నియంత్రణలో ఐహెచ్ఐపి పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, ఐడీస్పీ ఇన్‌చార్జి డాక్టర్ వి.జ్ఞానేశ్వర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి, డీడీఎం సుదర్శన్, డీఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌ను బోధించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మండలంలోని మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల పరిశీలన





**లింగాల గణపురం, సెప్టెంబర్, 22 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, జూనియర్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. మొదట ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ మొదటి, రెండో సంవత్సరం తరగతి గదులను సందర్శించి, పర్యవేక్షించారు. 9వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అకాడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఇంగ్లీష్ గ్రామర్‌పై విద్యార్థులను ప్రశ్నించారు. "What is homework?", "Homework is wha?" అనే రెండు వాక్యాల్లో ఏది సరైనది అని అడిగి, సరైన వాక్యం "ఔఫ్ట్రుఫ్ ఱం ఫ్ట్రశీఎవషశీతీఎ?" అని వివరించారు. సరైన వాక్య నిర్మాణం ఎలా ఉండాలో విద్యార్థులకు తానే స్వయంగా కలెక్టర్ అర్థమయ్యేలా వివరించి, ఇంగ్లీష్ గ్రామర్‌లో ని ప్రాథమిక అంశాలను బోధించారు. 10వ తరగతిని సందర్శించి, ఫిజిక్స్ (భౌతిక శాస్త్రం) బోధన తీరును పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. వంటశాలను పరిశీలించిన కలెక్టర్, కట్టెల పొయ్యిపై వంట చేయడాన్ని గమనించి, అసహనం వ్యక్తం చేశారు. గ్యాస్‌పై మాత్రమే వంట చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్ పట్టణంలోని 13వ వార్డు ఆఫీసర్స్ కాలనీ సంతోష్ నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోరండ్ల శివ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు




పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పరమేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ పంచామృతాభిషేకం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పరమేశ్వరుని కటాక్షం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థనలు చేశారు. అదేవిధంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పోరండ్ల శివ టీం సభ్యులు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో ఉత్సవాలను నిర్వహిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం పూజలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయంతో రైతులకు మేలు :జ్యోతి రెడ్డి

### జ్యోతి రెడ్డిఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము

నల్లగొండ సెప్టెంబర్ 22 ; (ప్రజా జ్యోతి ప్రతినిధి)
రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులపై అధికంగా ఆధారపడకుండా సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించేలా ప్రోత్స హించేందుకు జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కట్పల్లిలో సహజ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. జ్యోతి రెడ్డి దుద్దిపాల, కర్నాటి వెంకన్న, ఏవో. గౌతమ్, ఏ ఈ ఓ శిరీష, తదితరులు పాల్గొని రైతులకు




సహజ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భం గా రైతులకు సహజ వ్యవసాయం, నేల ఆరోగ్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, దేశీ ఆవు ఆధారిత వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు రసాయన ఆధారిత వ్యవసాయంతో పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, నేల సహజ సారాన్ని కాపాడుకోవడానికి సహజ వ్యవసాయ పద్ధతులు ఉపయోగ పడతాయని నిర్వాహకులు వివరించారు. జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువును పంపిణీ చేశారు. రైతులు తమ పొలాల్లో సహజ వ్యవసాయ పద్ధతులను దశలవారీగా ఆచరణలోకి తీసుకు రావాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో సహజ వ్యవసాయంపై అవగాహన పెంచడంతో పాటు, ఆరోగ్యకరమైన నేల ఆరోగ్యకరమైన పంట ఆరోగ్యకరమైన సమాజంఅనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు. నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో , రైతులు స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్య విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది

### యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్ టెన్షన్ సెంటర్ మోడల్ అధికారి ధర్మ నాయక్

ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి
విద్య అనేది విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని విద్యార్థుల్లో నైపుణ్యాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ఆధునిక





అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు విద్యా విధానాలు అమలు చేస్తుందని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్ టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి ధర్మానాయక్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆలేరు కేంద్రంలోని కౌన్సిలర్ల సమావేశం నిర్వహించాగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ 2026 విద్యా సంవత్సరానికి యూజీ పిజి డిప్లమా సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో ఉందని మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యాపార అభివృద్ధి ఆవిష్కరణలు నైపుణ్య శిక్షణ మార్గదర్శకత్వం అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారాం, కోఆర్డినేటర్ జ్యోతి, మరియు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# హరీష్‌రావును విమర్శించే నైతిక హక్కు బీర్ల ఐలయ్యకు లేదు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై ఆరోపణలు.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు

నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై పలు ఆరోపణలు చేశారు.

రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, భూముల ఆక్రమణలు, మట్టి, ఇసుక దందాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీర్ల ఐలయ్య తన ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం కావాలని కోరారు. అయితే, సమావేశంలో చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వివరణలు స్వతంత్రంగా ధ్రువీకరించాల్సి ఉంది.దగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో వెంచర్ల పేరుతో సామాన్య ప్రజలను మోసం చేశారని, మాసాయిపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 726లో, రాజాపేట మండలంలోని సర్వే నంబర్ 32లో భూముల అభివృద్ధి లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరిగాయని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి సమీపంలో భూవివాదంలో జోక్యం చేసుకుని భూములు, క్రషర్ మిషన్‌ను తన అనుచరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల్లో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు, వివిధ శాఖల నుంచి నెలవారీ మామూళ్ల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

#### ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు, వాహనాలు పెరిగిన తీరుపై ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని చిరుమర్తి లింగయ్య కోరారు. గతంలో మారుతీ 800 కారు ఉండగా ప్రస్తుతం పలు ఖరీదైన వాహనాలు, హిటాచీలు, టిప్పర్లు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఆస్తుల వివరాలపై స్పష్టత



ఇవ్వాలని అన్నారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చిరుమర్తి లింగయ్య విమర్శించారు. రుణమాఫీ, రైతుబంధు, ఎరువుల సరఫరా, పంటల బోనస్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కృష్ణా నది జలాల వినియోగం, జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం నీటిని వినియోగించుకుంటున్న తీరుతో పోల్చుతూ, తెలంగాణలో రైతులకు సాగునీరు ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకే కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీసే పరిస్థితి వస్తుందని అన్నారు

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన స్థాయిని గుర్తుంచుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావ ◌ులపై విమర్శలు చేయాలని చిరుమర్తి లింగయ్య సూచించారు. పెద్ద స్థాయి నాయకులను విమర్శించడం ద్వారా తన స్థాయి పెరుగుతుందని భావించడం భ్రమేనని అన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా చిరుమర్తి లింగయ్య తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి కార్యక్రమం, ఎమ్మెల్యేకు రాజకీయంగా కేసీఆర్ అందించిన సహకారం వంటి అంశాలను ప్రస్తావించారు. వేముల వీరేశం తన ఫామ్‌హౌస్ నిర్మాణానికి సంబంధించి భూవివాదంలో జోక్యం చేసుకున్నారని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అవసరం. బీఆర్ఎస్ శ్రేణుల ప్రైవేటు ఫామ్‌హౌస్‌లపై కాంగ్రెస్ నాయకులు పదేపదే ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వేముల వీరేశం ఫామ్‌హౌస్‌ను ముట్టడిస్తామని చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పై సమగ్ర విచారణకు డిమాండ్

### తహసిల్దార్ కు తక్కెళ్ళ పహాడ్ గ్రామస్తుల వినతి పత్రం

నల్లగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుతో పాటు గతంలో తమకు కేటాయించిన ప్లాట్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ




గ్రామస్థులు శాలిగౌరారం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. 2003–04 సంవత్సరాల్లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గ్రామంలోని నిరుపేదలకు ఒక్కొక్కరికి 150 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం 2013 నుంచి 2017 వరకు సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ పథకం ద్వారా గ్రామానికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అయితే, గతంలో తమకు కేటాయించిన ప్లాట్లలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టే సమయంలో తాము అభ్యంతరం వ్యక్తం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆ సమయంలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు, అర్హత లేని వారికి గతంలో కేటాయించిన ప్లాట్లు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.
ప్రస్తుతం డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో అర్హత ఉన్న కొందరు నిరుపేదలకు ఇళ్లు దక్కలేదని, తమకు అనుకూలంగా ఉన్న వారికి ఇళ్లు కేటాయించినట్లు గ్రామస్థులు ఆరోపించారు. అర్హతలు ఉన్నప్పటికీ ఇళ్లు పొందలేకపోయిన వారి వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియ, లబ్ధిదారుల అర్హతలు, గతంలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి విచారణ జరిపించాలని తహసీల్దారును గ్రామస్థులు కోరారు. అర్హత కలిగిన నిరుపేదలకు నిబంధనల ప్రకారం డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించడంతో పాటు, గతంలో తమకు కేటాయించిన ప్లాట్లపై కూడా న్యాయపరమైన నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మేధాల రాంబాబు, వేర్పుల రాము, వేర్పుల మహేష్, ఆనంతోజు బ్రహ్మచారి, పులిగిల్ల యాదగిరి, బాలయ్య, చోక్కల గోవిందమ్మ, తిరుపారి పార్వతమ్మ, నరేష్, రావుల లింగయ్య, తిరుపారి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.†

## అయిలన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

### ప్రజల తీర్పును గౌరవించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

### మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్

ఆలేరు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)
ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల అయిలన్నపై విమర్శలు చేసే నైతిక స్థాయి కల్లూరి రామచంద్రారెడ్డికి లేదని మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష ఆదరణ పొంది సుమారు 50 వేల ఓట్లతో విజయం సాధించిన బీర్ల అయిలన్నను విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మి వేసిన ట్లేనని వ్యాఖ్యానించారు.



ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎమ్మెల్యే బీర్ల అయిలన్నకు బ్రహ్మరథం పడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆదరణ పొందుతున్న నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు.గతంలో జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందిన విషయాన్ని గుర్తు పెట్టుకుని, ప్రస్తుతం తన రాజకీయ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని పిక్క శ్రీనివాస్ సూచించారు. ముందుగా సొంత పార్టీలో తన స్థానం, ప్రజల్లో తనకు ఉన్న ఆదరణను ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలన్న ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో విజయం సాధించడం కొందరికి జీర్ణించుకోవడం లేదని పిక్క శ్రీనివాస్ ఆరోపించారు. అందుకే ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా జీవితంలో ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు విమర్శలకే పరిమితమవుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.2029 ఎన్నికల్లో కూడా బీర్ల అయిలన్నకు ప్రజల మద్దతు కొనసాగుతుందనే భయంతోనే కొందరు ఇప్పటి నుంచే విమర్శలకు దిగుతున్నారని పిక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు తీసుకురావడం, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు.ఎమ్మెల్యే అయిలన్నను విమర్శించడంపై సమయాన్ని వృథా చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల అయిలన్నకు అండగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజల తీర్పును అవమానించేలా వ్యవహరించకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన కోరారు.

## ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు

### విఘ్నాలు తొలగించి విజయాలు అందించే దైవం వినాయకుడు

### ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.

దేవరకొండ, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి ) :
విఘ్నాలు తొలగించి విజయాలను అందించే దైవంగా వినాయకుడిని హిందూ సమాజం భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటుందని ఉండాలని కోరుకుంటారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయ రంగం తిరిగి గాడిన పడాలని, పాడి పంటలతో రైతు కుటుంబాలు సుఖసంతోషా




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేవరకొండ శాఖ కార్యకర్తలు అన్నారు. దేవరకొండ పట్టణంలోని 9 వార్డులో వినాయకునీ వద్ద ఆర్ఎస్ఎస్ దేవరకొండ శాఖ కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుమహా శయులకు గణపతి దేవుని ఆశీస్సులతో అల్పాహార కార్యక్రమాన్ని తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా శాఖ వారు మాట్లాడుతూ......దైవ పూజలు, ధార్మిక క్రతువులను విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకుడికి తొలి ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు.పిల్లలు, పెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తూ, కుటుంబాలు సుఖసంతోషాలతో లతో వర్ధిల్లేలా విఘ్నేశ్వరుడు ఆశీర్వదించాలని కోరుతూ ఏకదంతుడిని ప్రార్థిస్తునట్లు తెలిపారు. దేవరకొండ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న శాఖ క్రమశిక్షణకు మారుపేరని విద్యా బుద్ధులు నేర్పుతూ దేశ రక్షణకు పాటుపడాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. దేవరకొండ ఆర్ఎస్ఎస్ శాఖ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు పేర్కొన్నారు.
ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి, సన్నీ, వెంకట్, వెంకన్న అలాగే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాగయ్య, రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్,రామకృష్ణ బ్రహ్మచారి, రామాచారి యాదగిరి,నరసింహ చారి, మార మల్లయ్య,నగేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు

ఆలేరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో సర్పంచ్ జూకంటి అనిల్ , హుండ్లుము వివర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపులో చికిత్స కోసం గుర్తించిన వారిని మంగళవారం బస్సులో హాస్పిటల్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కళ్లెపు మధు, జన్న రవి, బండి రమేష్, ఇక్కిరి సంపతు, చేనేత సహకార సంఘం సహాయ కార్యదర్శి ఉమా ఋషి, డైరెక్టర్ రాములు రామ రుషి , మాజీ ఉపసర్పంచ్ నీల రామన్న తదితరులు పాల్గొన్నారు



## గణేషు నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఆలేరు సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గణేషు నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ జగన్మోహన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు ప్రశాంతంగా



సురక్షితంగా జరిగేలా చూడడంలో భాగంగా కీలక ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు నిఘ, నిమజ్జల ప్రాంతాలు, ముఖ్య కూడలిలో భద్రతను పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును ఎల్ఈడి లైట్ల వెలుతురు రాత్రి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు వీధి దీపాలు ప్రత్యేక ఎల్ఈడి లైట్లను తనిఖీ చేశారు. బారికేట్ల ఏర్పాట్లు భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మరియు ప్రమాదాలు జరగకుండా నిమజ్జన వేదికల వద్ద నిర్మించిన వారికేడ్ల పటిష్టతను సిబ్బందితో కలిసి స్వయంగా చూశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందిని కోరారు.

# రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22 డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామ పంచాయతీలో లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జీపీఓ అరుణ, సర్పంచ్ ముల్క సువర్ణ వెంకట్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముల్క సువర్ణ వెంకట్ మాట్లాడుతూ రేషన్ స్మార్ట్ కార్డులు అర్హులైన ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ అరుణ, సర్పంచ్ ముల్క సువర్ణ వెంకట్, ఉప సర్పంచ్ కొండ మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుందర్, దుర్గేష్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ గేటు వద్ద రోడ్డు గుంతలకు మరమ్మతులు

• ప్రమాదాల నివారణకు డిచ్‌పల్లి పోలీసుల చర్యలు



డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22 డిచ్‌పల్లి మండలం కమలాపూర్ రోడ్డులోని నాగపూర్ గేటు వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన రోడ్డు గుంతలను డిచ్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో మొరంతో పూడ్చారు. రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులకు ఇబ్బందులు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాటిని గుర్తించిన పోలీసులు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణతో పాటు వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా గుంతలను మొరంతో పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి పోలీస్ సిబ్బంది దశరథ్, పీసీ, ప్రభాకర్, పీసీ క్రియాశీలకంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చొరవతో గోదాం నిర్మాణం



లింగంపేట్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22. లింగంపేట్ మండలం షెట్పల్లి గ్రామంలో, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు రైతులకు అవసరమైన నిల్వ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో 30 లక్షల రూపాయల నిధులతో గోదాం నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఇందల్వాయి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం





ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 22 ఇందల్వాయి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఫర్హాద్ మేడం, డాక్టర్ సుశాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఫర్హాద్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై



తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు వయసుకు అనుగుణంగా సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలని, ముఖ్యంగా పాలు, గుడ్లు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. డాక్టర్ సుశాంత్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు తదితర పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# నరసన్నపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

• విద్యార్థులతో ముఖాముఖి • పాఠశాల సౌకర్యాలపై ఆరా • చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచన

• పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం

కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం సందర్శించి పాఠశాలలోని విద్యాబోధన, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. పాఠశాల తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, తరగతుల్లో విద్యాబోధన ఎలా కొనసాగుతోంది, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, యూనిఫాంలు అందుతున్నాయా, ఇతర మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు.

**వంటశాల, మరుగుదొడ్ల పరిశీలన**

అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటశాల గదిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. భోజనం తయారీ, పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు అవసరమైన పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.





**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ద్వారా వారు చదువుపై మరింత ఏకాగ్రత చూపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సిబా రాణి, తహశీల్దార్ హిమబిందు, ఏపీఓ అన్నపూర్ణ, నరసన్నపల్లి సర్పంచ్ రాసమొల్ల రవి, సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మన్నాన్పల్లి పాఠశాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



కొండాపూర్ ప్రజాజ్యోతి మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచందర్ రెడ్డి మాట్లాడుతూ.. "పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలి. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలు, విద్యార్థులు, యువత కలిసి పనిచేయాలి" అని అన్నారు. పాఠశాల విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. "పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది.. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతీ, ఉప సర్పంచ్ శివశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్లు రామచంద్రయ్య, నాగేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ బంధయ్య ,కాంగ్రెస్ నాయకులు బుచ్చయ్య, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



### మల్లికార్జున స్వామి వారి

## పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు





జహీరాబాద్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ ) మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి వారి పల్లకి సేవలో శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ "మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనిఆకాంక్షిస్తున్నాను. భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. స్వామి వారి కృపతో ప్రజలందరికీ శాంతి, సంతోషం కలగాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓంకార్ రెడ్డి, మాజి సర్పంచ్ రాజు హాబీ, సీనియర్ నాయకులు ప్రతాప్ కులకర్ణి, ఈశ్వర్ రెడ్డి, షకీల్, గోపాల్ , సంజు, రాథోడ్ భీమ్ రావు నాయక్, నయీం ఉద్దీన్, చిన్న రెడ్డి, బి రాజు, గాలెప్ప, యశ్వంత్ రెడ్డి, బక్కన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్ పోలీస్ స్టేషన్ నుంచే పాత నేరస్తుడి పరారీ!

• ఫింగర్‌ప్రింట్‌తో దొంగతనం కేసులో గుట్టు రట్టు • విచారణకు తీసుకొచ్చిన వ్యక్తి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న వైనం

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి దొంగతనం కేసులో కీలక ఆధారం లభించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొచ్చిన ఓ పాత నేరస్తుడు ఏకంగా పోలీస్‌స్టేషన్ నుంచే పరారైన ఘటన కొండాపూర్ మండలంలో కలకలం రేపింది. దొంగతనం జరిగిన ప్రాంతంలో లభించిన ఫింగర్‌ప్రింట్లను పరిశీలించగా పాత నేరస్తుడి వేలిముద్రలతో సరిపోలినట్లు సమాచారం. దీంతో ఆదివారం ఉదయం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

**ఫింగర్‌ప్రింట్‌తో గుట్టు రట్టు..**

మల్కాపూర్ చౌరస్తాలో నిర్వహించిన బయోమెట్రిక్ చెక్‌లో లభించిన ఫింగర్‌ప్రింట్లను పాత నేరస్తుల వివరాలతో పోల్చగా ఓ వ్యక్తి వేలిముద్రలతో మ్యాచ్ అయినట్లు తెలిసింది. దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని దొంగతనం కేసుపై విచారించేందుకు స్టేషన్‌కు తరలించారు. అయితే విచారణ ప్రారంభించే సమయంలో పోలీసుల దృష్టిని మళ్లించి సదరు వ్యక్తి స్టేషన్ నుంచి తప్పించుకున్నట్లు సమాచారం. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన పోలీసులు అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు!**

పాత నేర చరిత్ర ఉన్న వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకున్నారా? పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి స్టేషన్ నుంచే ఎలా తప్పించుకున్నాడు? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరిని వివరణ**

ఓ దొంగతనం కేసులో విచారణ నిమిత్తం పాత నేరస్తుడిని స్టేషన్‌కు తీసుకొచ్చామని తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పరారైన వ్యక్తిని పట్టుకునేందుకు అన్ని వైపులా గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఫింగర్‌ప్రింట్ ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు.. చివరకు అతడు పోలీస్‌స్టేషన్ నుంచే తప్పించుకోవడంతో ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




## వినాయక భక్తి పేరుతో అర్ధరాత్రి వరకు శబ్ద హోరు!

• రాత్రి 12 గంటల వరకు మోగుతున్న సౌండ్ సిస్టమ్‌లు • ఇబ్బందుల్లో గ్రామస్తులు

• పోలీసులు రాత్రివేళ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి

• డీజేలు వాడకం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

కొండాపూర్ ప్రజా జ్యోతి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భక్తి పేరుతో ఏర్పాటు చేస్తున్న సౌండ్ సిస్టమ్‌లు గ్రామస్తులకు ఇబ్బందిగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద సాయంత్రం ప్రారంభమయ్యే పాటలు, భక్తి కార్యక్రమాలు రాత్రి వేళల్లోనూ అధిక శబ్దంతో కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట తక్కువ శబ్దంతో భక్తి పాటలు ప్రారంభించి, అనంతరం క్రమంగా సౌండ్‌ను పెంచుతూ అర్ధరాత్రి వరకు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు నిద్రకు దూరమవుతున్నారని వాపోతున్నారు. భక్తి కార్యక్రమాలు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

**భక్తికి సమయపాలన అవసరం..**

వినాయక మండపాల వద్ద సౌండ్ సిస్టమ్‌లకు నిర్దిష్ట సమయపాలన, శబ్ద పరిమితి పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తి పేరుతో ఇతరుల ప్రశాంతతకు భంగం కలగకుండా ఉత్సవాలు నిర్వహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై కూడా ఉందని పేర్కొంటున్నారు. మరోవైపు అధిక శబ్దంతో కూడిన డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వల్ల ప్రజలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రాత్రివేళ పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి**

గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినిపిస్తున్న ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా శబ్ద పరిమితులు, సమయపాలన పాటించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తి పేరుతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా.. ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నదే గ్రామస్తుల ప్రధాన డిమాండ్‌గా మారింది.

## అమ్మ ప్రేమ చిరస్థాయిగా నిలవాలి

• హుగ్గెల్లిలో ఘనంగా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

• పాల్గొన్న గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి



జహీరాబాద్, సెప్టెంబరు 24( ప్రజా జ్యోతి న్యూస్ ) పర్యావరణ పరిరక్షణతో పాటు జన్మనిచ్చిన తల్లిపై ప్రేమ, గౌరవాలను చాటేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని హుగ్గెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం లేదా గౌరవార్థం ఒక మొక్కను నాటి,దానిని ఒక బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం ద్వారా భావితరా లకు స్వచ్ఛమైన వాతా వరణాన్ని, ప్రాణవాయువు ను అందించ వచ్చని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణను అలవరచుకోవాలని, పాఠశాలలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను ఉపాధ్యాయులు, విద్యార్థులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- వినాయక మండపం వద్ద అన్నదానం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్ అన్నారు. మంగళవారం రోజున దుబ్బాకలో వంద పడకాల ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన గణనధుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్ప





నైందని వారన్నారు. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో గణనాధుని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా భక్తులకు అన్నదానం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రతిరోజు వినాయకుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని దుబ్బాక పట్టణ యువకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన

చిన్నకోదూరు, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): వినాయక నవరాత్రుల సందర్భంగా చంద్లాపూర్ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధి వినాయకుడికి 30 రకాల తీపి వంటకాలతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మండల అధ్యక్షుడిగా మహేష్ నియామకం

చిన్నకోదూరు, సెప్టెంబర్22, (ప్రజాజ్యోతి):- సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) సాధన కమిటీ చిన్నకోదూరు మండల అధ్యక్షుడిగా బస్వరాజు మహేష్ నియామకమయ్యారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కమిటీ ఫౌండర్, జాతీయ అధ్యక్షుడు చంటి



ముదిరాజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.

### చేర్యాల సీసీఐ కేంద్రాల్లో

# పత్తి విక్రయానికి అవకాశం కల్పించాలి

- సరిహద్దు మండలాల రైతులకు పత్తి విక్రయ అవకాశం కల్పించాలి

చేర్యాల,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): చేర్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోళ్లకు బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రాజపేట మండలాల పరిసర గ్రామాల రైతులను అనుమతించాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి పి. రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ పరిసర మండలాల రైతులకు పత్తి విక్రయానికి అనుకూలంగా ఉండేదన్నారు. ప్రస్తుతం సీసీఐ పత్తి కొనుగోళ్లకు జిల్లా పరిధి నిబంధనలు అమలు చేయడంతో సమీపంలోని బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రాజపేట మండలాల రైతులు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పత్తి మార్కెట్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా మండలాల రైతులు తమ పత్తిని చేర్యాల మార్కెట్ పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలు, కాటన్ మిల్లుల్లో విక్రయించుకునేలా నిబంధనలు సడలించాలని కోరారు. దీంతో రైతులకు రవాణా ఖర్చులు, ఇతర ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగిన వెలికట్ట 271

# సర్వే నంబర్‌లో భూ హద్దుల కోసం సర్వే



కొండపాక,సెప్టెంబరు 22 (ప్రజాజ్యోతి):- కొండపాక మండలంలోని వెలికట్ట విశ్వనాథపల్లి శివారులోని 271 సర్వే నంబర్‌లో భూ హద్దుల నమోదు ప్రక్రియ రెండవ రోజు మంగళవారం కొనసాగింది. 327 ఎకరాల 9 గుంటల పూర్తి విస్తీర్ణానికి సంబంధించిన హద్దులను అధికారులు నమోదు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు 16 మంది సిబ్బందితో 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వంశీ తెలిపారు. ఒక్కో బృందంలో జీపీఓ, మండల సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్, అసిస్టెంట్ చొప్పున నలుగురు పనిచేస్తున్నారని వివరించారు. సర్వేలో భాగంగా 271 సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి పర్యవేక్షణలో అధికారుల బృందాలు సర్వే ప్రక్రియను కొనసాగిస్తున్నాయన్నారు. మంగళవారం విశ్వనాథపల్లి రవీంద్ర నగర్ జప్తి నాచారం శివారు సుజల స్రవంతి మిషన్ భగీరథ ప్రాంతాలను రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. సర్వే పూర్తి అయిన తర్వాత హద్దులను ఏర్పరిచే నివేదికను రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నారు.

# భూ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు

- కావాలని తమపై దుష్ప్రచారం
- భూకమతాల బదలాయింపులో భాగంగా నాడే పట్టాల పంపిణీ
- ముక్కిస సత్యనారాయణ రెడ్డి

చిన్నకోదూరు, సెప్టెంబర్22, (ప్రజాజ్యోతి):- మేడిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని తాము ఆక్రమించుకున్నట్లు వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని మాజీ ఆత్మకమీటి చైర్మన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ముక్కిస సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. 1962లో భూకమతాల బదలాయింపులో భాగంగా నాటి ప్రభుత్వం తమ పట్టా భూములను తీసుకుని ప్రభుత్వ భూములను తమకు అనుకూలంగా ఉన్న చోటు ఇచ్చారన్నారు. నాడు పది ఎకరాల మూడు గుంటల పట్టా భూమిని ప్రభుత్వం తీసుకుని ఎస్సీ కాలనీ నిర్మాణానికి, మామిడి చెట్ల పెంపకానికి ఇచ్చిందన్నారు. 1963లో ఏడు ఎకరాల ముప్పైతొమ్మిది గుంటల ప్రభుత్వ భూమిని తమకు ప్రభుత్వం అందించిందని తెలిపారు. అందుకు సంబంధించి అప్పటి పట్టాలు ఇప్పటికీ తమ వద్ద ఉన్నాయని చెప్పారు. అందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇంకా



తమకు మూడు ఎకరాల రెండుగుంటల భూమి రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పుడే అందించిందని, అప్పటినుండే సదరు భూమిలో కబ్జా కలిగి ఉండి మామిడి తోటలను ఏర్పాటు చేశామన్నారు. గత ధరణి పోర్టల్లో అట్టి భూమి ప్రభుత్వ భూమిగా చూపించిందని, ఈ విషయమై కలెక్టర్, కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా ఎన్వోసితో తిరిగి తమ పేరుపైకి పట్టా దిగి వచ్చిందని తెలిపారు. తమ పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా కొందరు కావాలని వ్యవహరిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. తమ భూములకు సంబంధించి స్పష్టమైన ఋుతువులు తమ వద్ద ఉన్నాయని అన్యాయంగా భూములను లాక్కున్నామంటూ తమపై అబాండం వేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి తమపై కక్షపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజంలో మమ్మల్ని దోషులుగా చిత్రీకరించి ఎందుకు కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు. తమ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ కమిషన్, జాతీయ కమిషన్లకు సైతం తమపై ఫిర్యాదు చేశారన్నారు. భూములకు సంబంధించి హైకోర్టు నుంచి నోటీసులు పంపించారని తర్వాత కోర్టు అదంతా బోగస్ అంటూ తేల్చిచెప్పిందని తెలిపారు. సమావేశంలో రైతులు పాపిరెడ్డి, భూపాల్ రెడ్డి,రాఘవ రెడ్డి, పాపి రెడ్డి,సుధాకర్ రెడ్డి, హన్మంత రెడ్డి,సర్పంచ్ సదానందం, ఉప సర్పంచ్ కిరణ్ రెడ్డి,రాజు,మల్లేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా తొమ్మిదో రోజు పూజలు

కొమురవెల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):- కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న మహాగణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, క్షేత్రపాలక పూజ నిర్వహించారు. అనంతరం మహాగణపతి





సన్నిధిలో గణపతి పూజ, శ్రీ గౌరీ పూజ, అఖండ దీప పూజ, జగద్గురు పంచాచార్యుల పూజ, ఆదిత్యాది నవగ్రహ



దేవతల ఆరాధన, బ్రహ్మాది పంచపాలిక దేవతల ఆరాధన, ఇంద్రాది అష్టదిక్పాలకుల ఆరాధన, ప్రధాన కలశ ఆరాధన నిర్వహించారు. అనంతరం మహాగణపతి స్వామివారికి చతుష్షష్టి ఉపచార మహాపూజ ఘనంగా నిర్వహించారు. లోకకల్యాణార్థం మహా పూర్ణాహుతి తదుపరి అగ్ని ప్రతిష్ఠ చేసి మహాగణపతి, గౌరీ, నవగ్రహ, దిక్పాలక, పంచాచార్య, రుద్ర, మృత్యుంజయ, అష్టోత్తర శత లక్ష్మీ గణపతి మూలమంత్ర మహాహోమాలతో పాటు జయాది హోమం నిర్వహించారు. అనంతరం అష్టదిక్పాలక బలి కార్యక్రమం చేపట్టి లోకకల్యాణార్థం మహా పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం స్వామివారికి నీరాజన మంత్రపుష్ప సమర్పణ, రాజోపచారాలు నిర్వహించి గణేశ స్వరూప బ్రహ్మచారి పూజ చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నమహాప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్ రెడ్డి, "ూజూ శ్రీ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీ నీల చేకంద్రశేఖర్, శ్రీ ఉపాధ్యాయుల చంద్రశేఖర్తో పాటు దేవస్థాన కార్యవర్గ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఏక్ పేడ్ మా కే నామ్'తో మొక్కలు నాటిన విద్యార్థులు

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్ఈఓ కోనేటి రవి



కొమురవెల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):- పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని గ్రామా మర్రిమూచ్చాల పాఠశాలలో నిర్వహించారు. వీజూూ కోనేటి రవి, జిల్లా సైన్స్ అధికారి ్రా. రాజమౌళి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీజూూ కోనేటి రవి మాట్లాడుతూ.. మానవ జీవితంలో మొక్కల ప్రాధాన్యత ఎంతో ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి్రా. రాజమౌళి మాట్లాడుతూ 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం ఉద్దేశ్యం, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం గురించి వివరించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పూల మొక్కలు, కలప మొక్కలు, పండ్ల మొక్కలు తదితర వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను పూర్తిగా పెరిగే వరకు సంరక్షిస్తామని ప్రకృతి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జు. కనకయ్య, +. ప్రవీణ్ కుమార్, ఎ. భూపతి రెడ్డి, =. విజయలక్ష్మి, +. ప్రమోదిని, వీ. లత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలాల నూతన కమిటీలను ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిరుదొడ్డి





మండల అధ్యక్షుడిగా అందె రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా దాసరి యాదగిరి ఎన్నికయ్యారు. అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడిగా మద్దికుంట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా భరత్ తేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన కార్యకర్తలు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, ఎన్నికల అధికారిగా శివాజీ, పరిశీలకులుగా జమీర్, ర్యాకం మల్లేశం, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనాథ్, పెరుమాండ్ల శ్రీనివాస్, గంగాధర్, రాజు, అమరేంద్ర చారి, శ్రీకాంత్, సురేష్, హరిప్రసాద్, రాజా గౌడ్,అ యాదయ్య, వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా

# వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్ణయాలు

- గోదాం నిర్మాణం, మార్కెట్ స్థలాల పరిరక్షణపై దృష్టి



దౌల్తాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి) దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మార్కెట్ ఆస్తులను పరిరక్షించడం లక్ష్యంగా పలు కీలక తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు. ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యాన్ని వర్షాలు, ఇతర ప్రకృతి పరిస్థితుల నుంచి రక్షించుకోవడానికి సరిపడా నిల్వ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆధునిక గోదాంల నిర్మాణానికి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గోదాం నిర్మాణం పూర్తయితే రైతులు తమ ధాన్యాన్ని భద్రంగా నిల్వ చేసుకునే అవకాశం లభిస్తుందని, దీనివల్ల నష్టాలు తగ్గడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు కూడా మెరుగుపడతాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ప్రభుత్వ రికార్డుల ప్రకారం మార్కెట్ కమిటీకి చెందిన భూములను గుర్తించి, వాటిపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించి తిరిగి మార్కెట్ కమిటీ ఆధీనంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ ఆదాయ వనరులను పెంచడం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేయడం, అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడం వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అలాగే మార్కెట్ కమిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి సభ్యులతో చర్చించి త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని తీర్మానం చేశారు. చైర్మన్ ఐలపురం కనకయ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మార్కెట్ కమిటీ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీకి చెందిన ప్రతి అంగుళం భూమిని పరిరక్షించి ప్రజాప్రయోజనాల కోసం వినియోగిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో కార్యదర్శి సుగ్రీవ్ తో పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ సన్మానోత్సవానికి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డికి ఆహ్వానం



**పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఈ నెల 24న పరిగి పట్టణ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న పరిగి మండల ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎం.అంజయ్య ఆధ్వర్యంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి. శ్రీనివాస్, దశరథ్, మధుసూదన్, వి. రఘు, మనోహర్, హరిచందర్, బుగ్గయ్య, కె. వెంకటయ్య, ఉస్మాన్ అలీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా విద్యా రంగంలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, విద్యాభిమానులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సహకరించాలని కోరారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న ముద్దం నర్సింహ యాదవ్

ప్రత్యేక పూజలు, అన్నదానంలో పాల్గొన్న ముద్దం





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** అంజయ్య నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, నాయి బ్రహ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. వినాయకుడి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో యువత, సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్, రామంతాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**ఉప్పల్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు 34 సంవత్సరాలుగా ప్రతిష్టిస్తున్న గణనాథుని మండపం వద్ద ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా పూజలు, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అందులో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ రామంతాపూర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు బండారు వెంకట్రావు హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు,భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియజేసారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి సంతోషంగా ఉండాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- మైలార్దేవుపల్లి డివిజన్ లోని పలు గణేష్ మండపాలను సందర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- గణనాథునికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి కొలువై ఉన్న పలు గణేష్ మండపాలను సందర్శించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మైలార్దేవుపల్లి డివిజన్ పద్మశాలి పురం,మధుభన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్,బుద్వేల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఆయన స్వయంగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, యువకులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ సమితి నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అస్తవ్యస్తంగా డ్రైనేజీ





- నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో కంపు కంపు
- బాటసారులకు తప్పని తిప్పలు
- నర్సింగ్ విద్యార్థులకు శాపంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ
- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ సూపరింటెండెంట్‌కు వినతి - అధికారులు, పాలకుల్లో మార్పు రావాలి
- బీజేపీ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం

**తాండూరు, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి :**
తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పీపీ యూనిట్ ప్రాంగణంలోని నర్సింగ్ కళాశాల వద్ద డ్రైనేజీ ద్వారా వెలువడిన మురుగునీరు చేరడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. తాండూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం, మరో కౌన్సిలర్ అంతారం కిరణ్, పలువురు బిజెపి నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వద్ద ఎన్నో దశబ్దాల క్రితం నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ఇలాంటి దుస్థితి నెలకొందని తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ నాగారం మల్లేశం గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు సెప్టిక్ ట్యాంక్ నుంచి అవుట్‌లెట్ సరిగా లేక పోవడంతో మురుగునీరు ప్రధాన రోడ్డుపైకి వచ్చి కళాశాల ప్రాంగణంలోకి చేరుతున్నట్లు తెలిపారు. దీంతో అటుగా వెళ్లే బాటసారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిత్యం దుర్వాసనతో కళాశాల పరిసరాల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని అన్నారు. ఇట్టి అంశంపై మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 28వ వార్డు కౌన్సిలర్ నాగారం మల్లేశం, 23 వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్‌కుమార్‌తో పాటు బీజేపీ నాయకులు ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాజా మాలిఖాన్‌ను కలిసి సమస్యను వివరించారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో బాగుచేసి శాశ్వత పరిష్కారం చూపాలని వినతిపత్రం అందించారు. ఇట్టి విషయంపై అధికారులు, పాలకులు కూడ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్ ఐ ఆర్ నోటీసులపై నిర్లక్ష్యం చేేదు





- ఈనెల చివరి నాటికి పూర్తి వివరాలు సమర్పించాలి
- వివరణ ఇవ్వని ఓటర్ల పేర్లు తొలగిస్తాం
- తాండూరు తహసిల్దార్ తారా సింగ్

**తాండూరు సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** గత రెండు నెలలుగా కొనసాగు తున్న ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయొద్దని తాండూరు తహసిల్దార్ తారా సింగ్ (ఓటు హక్కు కలిగిన) ఓటర్లకు సూచించారు. మంగళవారం రోజు తాండ పట్టణంలోని శ్రీ రామ్ మందిరం వద్ద ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం బిఎల్ఓ లకు అందజేసిన ఎస్ ఐ ఆర్ నమోదు పత్రాలలో సరైన ఆధారాలు లేకపోవడం మూలంగా 28777 మంది ఓటు హక్కు కలిగిన వ్యక్తులకు ఎన్నికల కమిషన్ ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇటీ నోటీసులను ఇప్పటికే 95 శాతం మేరకు అందజేయడం జరిగిందని చెప్పారు. 1987కు ముందు జన్మించిన వారు తన సొంత చిరునామా కలిగిన ప్రభుత్వం జారీ చేసిన రెండు పత్రాలు సమర్పిస్తే సరిపోతుందన్నారు. అదేవిధంగా 1987 నుండి 2004 మధ్యకాలంలో జన్మించిన వారు ఓటు హక్కును జాబితా నుండి తొలగిపోకుండా ఉండేందుకుగాను నోటీసులు అందుకున్న అందరు కూడా ఈనెల చివరి నాటికి సంబంధిత బి ఎల్ వో లకు సొంత చిరునామా కలిగిన పత్రాలతో పాటు తల్లి తండ్రికి చెందిన గుర్తింపు పత్రాలు సమర్పించవలసి ఉంటుందన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏమాత్రం వివరణ ఇవ్వకపోయినా మీ ఓటు కోల్పోవడం ఖాయమని హెచ్చరించారు. ఇదంతా ప్రక్రియ కూడా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియమావళి ఆదేశానుసారమే నోటీసులు జారీ చేయడం జరిగిందని వివరించారు. నోటీసులు తీసుకున్న ఓటర్లు 6615 మంది మాత్రమే వివరాలను సమర్పించినట్లు చెప్పారు. మిగతావారు నిర్లక్ష్యం చేస్తే మీ ఓటు హక్కును కోల్పోయిన తదుపరి ఎవరు కూడా బాధ్యత వహించారని గుర్తు చేశారు.

# ఓటర్ల జాబితా సవరణలో పత్రాల అప్‌లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణకు హాజరయ్యేలా చర్యలు
- ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలకు ఎన్నికల నమోదు అధికారి ఆదేశాలు




**పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని పరిగి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారీ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని ఏఈఆర్‌వోలు (తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, నాయబ్ తహశీల్దార్) ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణ (హియరింగ్)కు హాజరయ్యేలా సంబంధిత బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల సంఘం నిర్దేశించిన అవసరమైన పత్రాలను సేకరించి, ఎటువంటి ఆలస్యం లేకుండా బీఎల్‌వో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు.

వృద్ధులు, దివ్యాంగులు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనారోగ్య బాధితులు, విదేశాల్లో ఉన్న ఓటర్లకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ సభ్యులు అవసరమైన ఆధార పత్రా లతో ఏఈఆర్‌వో ఎదుట హాజరుకావచ్చని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల నుంచి అంగీకార పత్రం స్వీకరించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఏఈఆర్‌వోలకు సూచించారు. నో మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీలకు సంబంధించిన కేసుల్లో లాస్ట్ ఎస్ఐఆర్ ఎక్స్‌ట్రాక్ట్, అండర్‌టేకింగ్ లేఖ, తల్లిదండ్రులు లేదా తాతామామలతో సంబంధాన్ని నిరూపించే పత్రాలు, ఆధార్, ఎన్నికల సంఘం గుర్తించిన ఇతర పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని ఆదేశించారు.

విచారణ పూర్తయిన తర్వాత కూడా అనేక కేసుల్లో అవసరమైన పత్రాలు బీఎల్‌వో యాప్‌లో అప్‌లోడ్ కాకపోవడం గమనించామని పేర్కొంటూ, పెండింగ్‌లో ఉన్న అన్ని పత్రాలను తక్షణమే అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. ప్రతి హియరింగ్ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అప్‌లోడ్ స్థితిని బీఎల్‌వో సూపర్వైజర్లు, ఏఈఆర్‌వోలు నిరంతరం పర్యవేక్షించి పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారి సూచించారు.

## బోడుప్పల్ సర్కిల్‌లో అక్రమ కట్టడాల జోరు..

# చర్యల్లో ఎందుకీ తేడా

- సెటిల్‌మెంట్ కోసమే జేసీబీ ఎంటర్ కావడం లేదా? టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ఆరోపణలు!
- అక్రమ షెడ్లపై బోడుప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఉక్కుపాదం..ఫ్రీ విలేజ్ వద్ద మాత్రం మౌనం ఎందుకు?
- బోడుప్పల్ రాజశేఖర్ కాలనీ, గాయత్రి హిల్స్‌లో అక్రమ షెడ్ కూల్చివేతలు.. ఫ్రీ విలేజ్ షెడ్‌పై ఎందుకీ జాప్యం?
- అక్రమ కట్టడాలపై యాక్షన్‌లో సెలెక్టివ్ పాలసీనా? బోడుప్పల్‌లో స్థానికుల ప్రశ్నలు
- లోకల్‌కు ఒక న్యాయం.. నాన్‌లోకల్‌కు మరో న్యాయమా? బోడుప్పల్ టౌన్ ప్లానింగ్‌పై ఆగ్రహం
- అక్రమ షెడ్లపై కొరడా.. మరికొన్నింటిపై మౌనం! అధికారుల తీరుపై అనుమానాలు
- 24 గంటల్లో యాక్షన్ ఎక్కడ? ఫ్రీ విలేజ్ అక్రమ షెడ్‌పై అధికారుల మౌనం
- అక్రమ కట్టడాలపై కఠిన చర్యలంటూ.. ఫ్రీ విలేజ్‌లో మాత్రం ఎందుకీ నిశ్శబ్దం?
- కూల్చివేతల్లోనూ తేడాలా? బోడుప్పల్ సర్కిల్ అధికారుల తీరుపై స్థానికుల మండిపాటు
- ఒకచోట కూల్చివేత.. మరోచోట మౌనం! బోడుప్పల్ టౌన్ ప్లానింగ్‌పై తీవ్ర విమర్శలు



**ఉప్పల్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కూల్చివేతలు చేపడుతు న్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజుల వ్యవధిలో రాజశేఖర్ కాలనీ, గాయత్రి హిల్స్ కాలనీల్లో అక్రమంగా నిర్మించిన షెడ్లను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఫ్రీ విలేజ్ కాలనీ పరిసరాల్లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ షెడ్‌పై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ఫిర్యాదులు వచ్చిన నిర్మాణాలపై చర్యలు ఆలస్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు.లోకల్‌కు ఒక న్యాయం.. నాన్‌లోకల్‌కు మరో న్యాయమా? అంటూ స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరి నిర్మాణాలపై వేగంగా చర్యలు తీసుకుంటూ, మరికొన్ని నిర్మాణాల విషయంలో జాప్యం ఎందుకు జరుగుతోందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతం, వ్యక్తి అనే తేడా లేకుండా అన్ని అక్రమ కట్టడాలపై ఒకే విధమైన నిబంధనలు, ఒకే విధమైన చర్యలు అమలు చేయాలని వారు కోరుతున్నారు.ఫ్రీ విలేజ్ పరిసరాల్లోని అక్రమ షెడ్‌పై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ స్థాయిలో స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

## విజయ అంకితకు ఘన సన్మానం

విద్యార్థిని అభినందించిన రామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు



**తాండూరు, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విజయ అంకితను తాండూరు రామకృష్ణ సేవా సమితి, బాలల మాసపత్రిక మొలక ప్రతినిధుల బృందం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ రాధిక దంపతుల కూతురు విజయ అంకిత ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు బషీరాబాద్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిందని చెప్పారు. తదుపరి అదే పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనంతరం ఒక్క లక్ష్యంతో చదివిన తన మొదటి ప్రయోజనంలోనే విజయ అంకిత జాతీయస్థాయిలో జరిగిన నీట్ (మెడికల్) ప్రవేశ పరీక్షలో 3730 స్టేట్ ర్యాంక్ సాధించి, తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం అన్నారు.

ఇలాగే పట్టుదలతో మెడికల్ విద్య పూర్తి చేసుకొని ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శివగీత, ఉపాధ్యాయులు శ్రీవాణి, రూపారాణి, సృజనాదేవి, కళావతి, సరస్వతి, పింకీ బాయి, స్వర్ణలత, సువర్ణ, జ్యోతి, వెంకటలక్ష్మి, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి పెన్షన్

- ఇది కాంగ్రెస్ కే సాధ్యం
- గ్రామ సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న



**తాండూరు, పెద్దేముల్, సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** అర్హులైన అందరికీ కూడా ప్రభుత్వం అందించే పెన్షన్ సదుపాయం పొందేందుకు అవకాశం ఉందని పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ బోయిని మంజుల బిచ్చన్న గుర్తు చేశారు. మంగళవారం రోజు గ్రామాన్ని సందర్శించిన మండల విద్యాధికారి నర్సింగ్ రావ్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 31 దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ సదుపాయం పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్ వంటి ప్రత్యేక సదుపాయాలను కూడా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులైన అందరికీ అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 31 మంది దరఖాస్తులను అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రషీద్ పాషా , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చన్న, బోయిని శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలి

కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా న్యూ బోయిన్‌పల్లి రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోదరుడి మండపాన్ని పలువురు భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు కంటోన్మెంట్ బోర్డు 1, 6వ వార్డుల పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల అభివృద్ధి, సంక్షేమ సంఘాల ప్రతినిధులు గణనాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి కాలనీ సంక్షేమ సంఘాల నాయకులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. గణనాథుని ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు మాలాద్రి, నాగేశ్వర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌గౌడ్, గోపాల్‌గౌడ్, దుర్గయ్య, అజిత్, శ్రీకాంత్, మోహన్, వెంకటేశ్వర్లు, ఠాకూర్, శేషు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 24,25 న డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):
: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఏ), కరీంనగర్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి సెప్టెంబర్ 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు




నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డి. వరలక్ష్మి తెలిపారు.కళాశాలలో బీఏ (ఈఎం)లో 13, బీకాంలో 15, బీఎస్సీ లైఫ్ సైన్సెస్‌లో 12, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్‌లో 6, బీఏ (ఉర్దూ మీడియం)లో 27 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సెప్టెంబర్ 24, 25 తేదీల్లో కళాశాలకు రావాలని తెలిపారు. అందుబాటులో ఉన్న సీట్ల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత విద్యను కొనసాగించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## అంబులెన్స్‌లోనే గర్భిణీకి సురక్షిత ప్రసవం: పసికందుకు జన్మనిచ్చిన లావణ్య

బీర్ పూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):



సకాలంలో అంబులెన్స్ సిబ్బంది స్పందించడం, సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఒక గర్భిణీకి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవమైంది. ఈ అరుదైన ఘటన సారంగాపూర్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన ఇ. శ్రీనివాస్ భార్య ఇ. లావణ్యకు నొప్పులు రావడంతో ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు అత్యవసర అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న వెంటనే బీర్ పూర్ అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసింది.అయితే, మార్గమధ్యంలోనే లావణ్యకు నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటీ మామిడి పరమేష్, పైలట్ తిప్పని శేఖర్ అంబులెన్స్‌ను పక్కకు నిలిపి, అత్యవసర ప్రసవానికి ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా, లావణ్య మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, పసికందు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. సరైన సమయంలో స్పందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడిన ఈఎంటీ పరమేష్, పైలట్ శేఖర్‌లను గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు అందేలా చర్యలు : సర్పంచ్ రాంరెడ్డి

గొల్లపెల్లి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెంగళాపూర్ సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు ఇంకా ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందకపోతే గ్రామం లోని రేషన్ డీలర్‌ను సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇ గంగయ్య డీలర్ రావేందర్ ఎం రాజేందర్ రెడ్డి సిహెచు గంగయ్య జి పోషరాజులు ఎం మధు ఎం లక్ష్మి వి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కట్లకుంటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఏడుగురిపై కేసు.. రూ.8,740 నగదు సీజ్



మేడిపల్లి, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:
కట్లకుంట గ్రామంలోని ఎస్సీ మాల సంఘ భవనంలో అర్ధరాత్రి పేకాట ఆడుతున్న ఏడుగురిని మేడిపల్లి పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.8,740 నగదును సీజ్ చేశారు. సంఘ భవనాలు, గణేష్ విగ్రహాల వద్ద పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

## భూపతిపూర్‌లో దుర్గా నవరాత్రుల ఉత్సవ కమిటీ ఏర్పాటు

రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పాలకవర్గం సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కార్యాచరణ రూపొందించ నున్నారు. క మిటీ అధ్యక్షునిగా ఎల్లాల రాజేందర్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సిలివేరి జలంధర్, వాసల మహేష్, ఎడ్ల రాజారెడ్డి, నలిమెల అనిల్ లను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా చెట్‌పెల్లి మారుతి, బొడ్డుపెల్లి జగన్, కోశాధికారిగా నూకల గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

రాయికల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):
వినాయక నిమజ్జన వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద నిమజ్జన



ఏర్పాట్లను ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలను నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు.
నిమజ్జన ప్రదేశంలో వేదిక, విద్యుత్ దీపాలు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. భారీ క్రేన్లు, చిన్న క్రేన్లను అవసరానికి అనుగుణంగా సిద్ధంగా ఉంచాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. భక్తులు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భక్తులంతా శాంతియుత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాత్రికేయునికిదక్కినఅరుదైన గౌరవం

### జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

### సామాజికసేవలు,పాత్రికేయారంగంలోచేస్తున్నసేవలనూ గుర్తించి అందజేత

### హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలోఅవార్డుఅందజేత

వేములవాడ,సెప్టెంబర్,22:ప్రజాజ్యోతి.
వేములవాడ ప్రాంత నివాసి జర్నలిస్టు చేకూర్తి నవీన్ పటేల్ కూ అరుదైన గౌరవం లభించింది సామాజిక సేవలు చేస్తూ పాత్రికేయ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి వారికి హైదరాబాద్ రవీంద్ర భారతి మెయిన్ అడిటోరియం లో ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. గత ఐదు సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్నందుకు పాత్రికేయ రంగంలో చేస్తున్న సేవల నూ గుర్తించి వారికి ఈ అవార్డు అందజేశారు. జర్నలిస్ట్ చేకూర్తి నవీన్ పటేల్ కూ ఈ అవార్డు రావడం పట్ల పలు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వారి స్నేహితులు, కుల బందావులు వారు మరిన్ని అవార్డు లు పొందాలని ఆకాంక్షించారు.




## గణపతి నిమజ్జన వెళ్లే వాహనాల దారి కోసం ప్రత్యేక ఏర్పాటు

### – మంథని గోదావరి తీరంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో పనులు

మంథని, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):
మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. గణపతి నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంథని గోదావరి పరిసరాల్లో మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గణపతి నిమజ్జన దారి కోసం స్టోన్ డస్ట్ పోయించి, గోదావరి పరిసరాలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి నిమజ్జనం కోసం గోదావరి నదికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వీధి దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, వైద్య సహాయం తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# వరి సన్న రకాల సాగు పై రైతులకు అవగాహన

కొనరావుపేట,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ పథకంలో భాగంగా కోనరావు



పేట మండలం నిమ్మపల్లి రైతు వేదికలో రైతు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వరి సన్న రకాలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, వరి ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కోనరావుపేట పాక్స్ చైర్మన్ చేపూరి గంగాధర్, భూక్యారెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సాయికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అనుముల సహజ రైతులకు సాగు మెళకువలు, చీడపీడల నివారణ, నాణ్యమైన ధాన్యం ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

# విద్యారంగ అభివృద్ధికి రూ.70 కోట్లు

### విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంది: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు

సుల్తానాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):
విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.



మంగళవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా విజయ రమణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఉదయాన్నే పనులకు వెళ్లడంతో విద్యార్థులకు అల్పాహారం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వారానికి ఆరు రోజుల పాటు ఇడ్లీ–సాంబార్, పూరీ–ఆలూ కుర్మా, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ–సాంబార్, బోండాతో పాటు పాలు అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.70 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్, నూతన భవనాలు, మరుగుదొడ్లు, ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు.రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే పిల్లర్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఏడాదిలో పనులు పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల హాస్టళ్లను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓదెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గర్రెపల్లి పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని విజయరమణరావు హామీ ఇచ్చారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, గర్రెపల్లి సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు: 'మహాదేవ్ టీమ్' ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సారంగాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):
సారంగాపూర్ మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో కొలువైన గణనాథుడి సన్నిధిలో 'మహాదేవ్ టీమ్' ఆధ్వర్యంలో మంగళవారం మహా



అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీకాంతాచార్యుల సమక్షంలో స్థానిక సర్పంచ్ చేకుట అరుణ – శేఖర్ దంపతులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామాజిక దృక్పథంతో అన్నదానాన్ని ఏర్పాటు చేసిన 'మహాదేవ్ టీమ్' యువకులను సర్పంచ్ దంపతులతో పాటు ఉప సర్పంచ్ లచ్చయ్య, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, న్యారబోయిన గంగాధర్, మాజీ ఎంపీటీసీ కొండ్ర రామచంద్ర రెడ్డి, కాలగిరి మధుసూదన్, ఏలూరి గంగారెడ్డి, కొక్కు గంగారం మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ పనులను పరిశీలించిన ప్రముఖులు

రాయికల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)
శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణంలో భాగంగా మంగళవారం స్లాబ్ పనులను భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, డా, తురగ రాజారెడ్డి, బండారు కమలాకర్ రావు, జిల్లా విద్యాపీఠం కార్యదర్శి కూర్మ



పెద్ద మల్లారెడ్డి, గాజేంగి అశోక్, బొమ్మకంటి రాంగోపాల్, కడకుంట్ల ప్రభాకర్, మామిడాల లక్ష్మీనారాయణ, బిరుదరాజు సుభాష్ రాజు, చౌడారపు సతీష్, సింగు నరేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ కార్యక్రమానికి అవసరమైన సహకారం, తదుపరి కార్యాచరణపై చర్చించారు. విద్యా సేవకు చేయూతగా శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధి, భవన నిర్మాణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## మేడిపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

మేడిపల్లి: సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:
మేడిపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలతో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి, మహిళలు మంగళకరమైన వాతావరణంలో పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, ఐక్యత నెలకొంటాయని తెలిపారు. కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు కుంకుమ, పూజా సామగ్రిని గోస్కి మధు అందజేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు

### సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలోసోషల్ మీడియా వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం




కలిగించే విధంగా పోస్టులు పెట్టడం,అసత్య ప్రచారాలు షేర్ చేయడం, ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ,అవసరమైతే హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలైన వాటిలో మతవిద్వేషాలు, ఇతరుల మనోభావాలకు సంబంధించి అసత్య ప్రచారాలు చేయడం, పోస్ట్ లు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన అడ్మిన్లతో సహా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని,శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డిఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.

# ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

• మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్ష • పలు గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు
• అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం • ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు నిర్వహించుకోవాలని సూచన

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి** విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని పలు వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**పలు మండపాల్లో పూజలు**

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, గురవాయిగూడెం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు,







ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద మారుతినగర్, ఖమ్మం నగరంలోని బేడ జంగాల కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంత్రి సందర్శించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలి**

గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. భక్తులందరూ సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్‌చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్, పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి తగ్గుతుందా.. పబ్లిసిటీ పెరుగుతుందా!

**ఇల్లందు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** పండుగ అంటే భక్తి.. ఆధ్యాత్మికత.. సంప్రదాయాలు.. పరస్పర ప్రేమాభిమానాలు గుర్తుకు వస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో పండుగల నిర్వహణలో భక్తితో పాటు ప్రచారానికి కూడా ప్రాధాన్యత పెరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మండపాల వద్ద భక్తి కార్యక్రమాలతో పాటు భారీగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, శుభాకాంక్షల పోస్టర్లు దర్శనమివ్వడం చర్చనీయాంశంగా మారుతుంది. దింతో భక్తులు భక్తి కన్న పబ్లిసిటీ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారా అనే చర్చ జోరందుకుంది.

**పోటాపోటీగా గణేష్ మండపాలు!**

గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణం, మండలంలలో వివిధ ప్రాంతాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. తమ మండపం ప్రత్యేకంగా కనిపించాలనే ఉద్దేశంతో అలంకరణలు, విద్యుత్ దీపాలు, భారీ విగ్రహాలు, ప్రత్యేక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక ప్రాంతంలో ఏర్పాటైన మండపాన్ని మించి మరో ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలనే పోటీ కూడా కొన్నిచోట్ల కనిపిస్తుంది. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహించడం మంచి పరిణామమే అయినప్పటికీ.. ఆధ్యాత్మిక కార్యక్రమాల కంటే ఆర్భాటం, ప్రచారం ప్రధానంగా మారకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఫ్లెక్సీలతో ప్రచార హోరు**

గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు తదితరులు శుభాకాంక్షల పేరుతో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని చోట్ల మండపం కంటే ఫ్లెక్సీలే ఎక్కువగా కనిపించే పరిస్థితి ఏర్పడుతుంది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన మండపం చుట్టూ ప్రచార ఫ్లెక్సీలతో నిండిపోవడంతో అసలు పండుగ సందేశం పక్కకు వెళ్లిపోతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**పండుగ ఏదైనా.. ప్రచారమే ప్రధానమా?**

కేవలం వినాయక చవితి మాత్రమే కాకుండా.. వివిధ పండుగలు, జయంతులు, వర్ధంతులు, సామాజిక కార్యక్రమాల సందర్భంగా కూడా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సాధారణంగా మారింది. పండుగ శుభాకాంక్షల పేరుతో వ్యక్తిగత ప్రచారం చేసుకోవడం, తమ పేరు, ఫొటో ప్రజలకు కనిపించేలా చేయడం కోసం పోటీ పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో పండుగల అసలు ఉద్దేశ్యం, ఆధ్యాత్మికత, సామాజిక సందేశం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోందనే చర్చ జరుగుతుంది.

**భక్తి కంటే ఆర్భాటం పెరుగుతుందా?**

భక్తి అనేది మనసుకు సంబంధించినది. దేవుడిపై విశ్వాసం, నియమ నిష్ఠలు, సేవా కార్యక్రమాలు, ఇతరులకు సహాయం చేయడం వంటి వాటిలో భక్తి ప్రతిబింబిస్తుంది. అయితే పండుగల నిర్వహణలో ఖర్చు, హంగామా, ప్రచారం పెరుగుతున్న కొద్దీ భక్తి అంతరార్థం మరుగున పడకూడదని పలువురు సూచిస్తున్నారు. గణేష్ ఉత్సవాలు కేవలం విగ్రహ ప్రతిష్ఠ, నిమజ్జన కార్యక్రమాలకు పరిమితం కాకుండా.. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, రక్తదానం, అన్నదానం, పేదలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం వంటి సామాజిక కార్యక్రమాలకు వేదికగా మారితే మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పండుగల సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తప్పు అని చెప్పడం కాదు.. అయితే వాటి పరిమాణం, సంఖ్య, ఉద్దేశ్యం గురించి ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'నా పేరు ఎంత పెద్దగా కనిపించింది?' అనే ఆలోచన కంటే 'ఈ పండుగ ద్వారా సమాజానికి ఏం చేశాం?' అనే ఆలోచన ముందుకు వస్తే పండుగలకు మరింత అర్థం చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారు.

**భక్తి పెరిగి.. పబ్లిసిటీ తగ్గేనా?**

పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. వాటిని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రచారం కోసం కాకుండా భక్తి కోసం.. పోటీ కోసం కాకుండా సేవ కోసం.. ఆర్భాటం కోసం కాకుండా ఆధ్యాత్మికత కోసం పండుగలను నిర్వహిస్తే వాటి పరమార్థం నెరవేరుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే రానున్న రోజుల్లో పండుగల నిర్వహణలో పబ్లిసిటీ కంటే భక్తికి, ఆర్భాటం కంటే ఆధ్యాత్మికతకు, పోటీ కంటే సేవకు ప్రాధాన్యత పెరుగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.



గణేష్ మండపాలలో ప్రచారాలకే ప్రాధాన్యత
• పోటాపోటీగా మండపాల ఏర్పాటు..
• అదే స్థాయిలో ఫ్లెక్సీల హోరు
• ఏ పండుగైనా ఇదే తంతు..
• ఆధ్యాత్మికత కంటే ఆర్భాటానికే పెద్దపీట?
• భక్తి పెరిగి.. పబ్లిసిటీ తగ్గేనా?
• భక్తులు జర ఆలోచించరూ!

# ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

• బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు

**చర్ల, సెప్టెంబర్ 22 :(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా రాజకీయ వివాదాలు, పరస్పర విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలు సైతం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా సాగడం లేదని అన్నారు. రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్, వర్షాభావం, ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాతారావు అన్నారు. మరోవైపు నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, జాబ్ క్యాలెండర్, యువత డిక్లరేషన్, నిరుద్యోగ భృతి అమలుకు నోచుకోక నిరాశకు గురవుతున్నారని 60 ఏళ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. దళితులు, గిరిజనులు, బీసీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. దళిత బంధు, బీసీ బంధు, పోడు భూముల సమస్యలపై స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ అమలు కావడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు సైతం అందడం లేదని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు 97 జీవోతో నష్టం జరుగుతోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లకు రూ.12 వేల ఆర్థిక సాయం, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలను ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం చేకూర్చే చర్యలు చేపట్టకుండా నష్టాన్ని కలిగించే విధానాలను అవలంబిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ అంశాలను పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు.



# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**ఇల్లందు, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్, సహచర గిరిజన ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఇల్లందు ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య కలిశారు. ఇటీవల తిరుమల తిరుపతి శ్రీవారి దైవదర్శనానికి వెళ్లి రావడంతో ముఖ్యమంత్రిని శ్రీవారి శాలువాతో సత్కరించి మహా ప్రసాదం అందజేశారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గిరిజన శాసనసభ నియోజకవర్గాలకు అధికంగా ఇండ్లను కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట, భద్రాచలం, వైరా, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సత్తుపల్లిలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేపించండి

• పెండింగ్ సమస్యలు పరిష్కరించండి
• మంత్రి పొంగులేటికి విశ్రాంత ఉద్యోగుల వినతిపత్రం

**సత్తుపల్లి సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి)** నియోజకవర్గం కేంద్రమైన సత్తుపల్లిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోరకు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు.మంగళవారం సత్తుపల్లి పర్యటన చేసిన మంత్రి పొంగులేటితో విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఖమ్మంలో ఉన్న వెల్నెస్ సెంటర్ దూరంగా ఉందని, సత్తుపల్లిలో సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాదిమందికి ఉపయోగకరంగా ఉంటుందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని,50 శాతం పిట్మెంట్ మంజూరు చేయాలని కోరారు. 6 డీఏల మంజూరు,రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిల చెల్లింపు, సిపిఎస్ ను యూపీఎస్ గ మార్పుచేయాలని కోరారు.తప్పకుండా సమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.వినతిపత్రం అందచేసిన వారిలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి ,ప్రకాశరావు ,మధుసూదనరాజు, కమల కుమారి తదితరులు ఉన్నారు.



## మానవత్వంలో ముందడుగు..మిరాకిల్ మైండ్స్ పాఠశాల..

• సేవా భావంతో రూ..40వేలు ఆర్థిక సహాయం అందించిన మిరాకిల్ మైండ్స్ విద్యార్థులు

**సత్తుపల్లి సెప్టెంబర్22(ప్రజా జ్యోతి)** విద్యతో పాటు మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో మిరాకిల్ మైండ్స్ -- ది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్త క్యాన్సర్‌తో పోరాడుతున్న చార్లెస్ ఫిన్నీ అనే చిన్నారికి వైద్య ఖర్చుల కోసం మిరాకిల్ మైండ్స్ విద్యార్థులు తమ వంతు సహాయంగా రూ..40వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో ఈ మొత్తాన్ని సమకూర్చి, అవసరంలో ఉన్న కుటుంబానికి అందించడం జరిగింది.చదువు అంటే కేవలం పుస్తకాల జ్ఞానం కాదు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం కూడా నిజమైన విద్యే" అనే సందేశాన్ని విద్యార్థులు తమ సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. మిరాకిల్ మైండ్స్ విద్యార్థుల ఈ సేవా కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, మానవత్వం, దయ, బాధ్యత, సేవాభావం వంటి విలువలను పెంపొందిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ రత్నాకర్ మొండ్రు తెలిపారు.



## ఏదులాపురం ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

• నాణ్యతలో రాజీ పడొద్దు • రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
• ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ.

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తరుణీ హట్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవన సముదాయం అందుబాటులోకి వస్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట లభిస్తాయని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మండలంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

– డీజేలకు అనుమతి లేదు: ఎస్సై గోపి

**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** మండలంలోని వినాయక నిమజ్జనాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి, ఊరేగింపులకు డీజేల అనుమతి లేదని కారేపల్లి ఎస్సై బి. గోపి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జనాలు కమిటీ వారు ప్రశాంతంగా నిర్వహించాలి, ఎలాంటి అల్లర్లు,ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత కమిటీ వారిదే అలాగే ఊరేగింపుకి డీజేలు పెట్టరాదు. ఎవరైనా డీజేలు పెట్టనచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిమజ్జనం ఊరేగింపు పూర్తి బాధ్యతలు కమిటీ వారు తీసుకొని పోలీసు వారికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనం రాత్రి 10:00 లోపు చేయాలని ఆయన నవరాత్రుల ఉత్సవ కమిటీ వారికి తెలిపారు.




# రాళ్ళాపురంలో వైద్య శిబిరం

• సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: హారిక




**చర్ల, సెప్టెంబర్ 22 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా మంగళవారం రాళ్లాపురం గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. చర్ల (కొయ్యూరు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హారిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు.ఈ శిబిరంలో ఒకరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు. అనంతరం అవసరమైన వైద్య చికిత్స అందించారు. గ్రామంలోని పాఠశాలను కూడా వైద్య బృందం సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. హారిక మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల వ్యాప్తిని అరికట్టాలని కోరారు. జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆశా కార్యకర్తలకు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.డా. హారిక ఆదేశాల మేరకు ఉప్పరిగూడెం, పాత చర్ల, రామానుజపురం, లింగాపురం పాడు గ్రామాల్లో కూడా ఆరోగ్య శిబిరాలు, డ్రై డే కార్యక్రమాలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు, స్వరూప, ఆశా కార్యకర్తలు భద్రమ్మ, రంగమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాంకీ సంస్థతో జీహెచ్ఎంసీ ఒప్పందం

### చెత్త సేకరణ ప్రైవేటీకరణకు అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): చెత్త సేకరణ కోసం కేవలం కార్మికులు మాత్రమే కాకుండా, కార్పొరేట్ సంస్థలు కూడా పోటీ పడుతున్నాయి. స్వచ్ఛత పేరుతో ప్రయోజనాలు పొందాలని ప్రభుత్వం కూడా భావిస్తోంది. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే విధానాన్ని ప్రైవేటీకరించే దిశగా హైదరాబాద్ నగరం అడుగులు వేస్తుండటంతో, వివిధ వర్గాలు లాభాలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న జీవనోపాధి పోరాటం ప్రధానంగా కనిపిస్తోంది. ఎందుకంటే గత మూడు దశాబ్దాలుగా నగరంలో అమలవుతున్న ప్రత్యేకమైన ఇంటింటి చెత్త సేకరణ వ్యవస్థను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ఇప్పటికే ఈ దిశగా చర్యలు చేపట్టాయి. దాదాపు ముప్పై ఏళ్లుగా ప్రైవేట్ వ్యక్తులే హైదరాబాద్‌లో చెత్తను సేకరిస్తున్నారు. ప్రారంభంలో మూడు చక్రాల రిక్షాలను ఉపయోగించి చెత్తను సేకరించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జీహెచ్ఎంసీ ఈ కుటుంబాలకు ఆటోలను సమకూర్చింది. ప్రస్తుతం 4,795 'స్వచ్ఛ' వాహనాలు జీహెచ్ఎంసీ పరిధిలో 2,122, సీఎంసీలో 1,276, ఎంఎంసీలో 1,297 ఉన్నాయి. వీటిపై ఆధారపడి 5,000 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కొంతమంది వాహన నిర్వాహకులు యజమానుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండగా, మరికొందరు నెలవారీ రుసుము చెల్లించలేదనే కారణంతో కొన్ని ప్రాంతాల్లో చెత్తను సేకరించడానికి నిరాకరిస్తున్నారు. దీనివల్ల చెత్త సేకరణలో సమస్యలు తలెత్తి, వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. అయినప్పటికీ మెజారిటీ కార్మికులు క్రమశిక్షణతో తమ విధులను నిర్వర్తిస్తున్నారు. అయితే వ్యవస్థ ప్రైవేటీకరణ దిశగా సాగుతుండగా, పారిశుధ్య కార్మికులు సూచనలను పాటించడం లేదని, ఇంటింటి చెత్తను సరిగ్గా సేకరించడం లేదని ఆరోపిస్తూ మూడు కార్పొరేషన్లు చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఇంటింటి చెత్త సేకరణ, ద్వితీయ స్థాయి చెత్త రవాణా, డంపింగ్ యార్డ్ నిర్వహణ వంటి బాధ్యతల సమగ్ర ప్యాకేజీ కోసం జీహెచ్ఎంసీ రాంకీ సంస్థకు టన్నుకు రూ.2,200 చెల్లిస్తుంది. రోజుకు 10,000 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండటంతో జీహెచ్ఎంసీ ఏడాదికి రూ.803 కోట్లు ఖర్చు చేస్తోంది. ఒకవేళ పారిశుధ్య కార్మికుల వ్యవస్థను తొలగిస్తే రాంకీకి చెల్లించే మొత్తం టన్నుకు రూ.2,473కి పెరుగుతుంది. తద్వారా రాంకీ ఆదాయం రూ.902 కోట్లకు చేరుతుంది.

## జైలుకెళ్లేందుకు సిద్ధం

### ఈ ఏడాది చివర్లో బంగ్లాదేశ్‌లో ఉంటా.. బంగ్లాలో తీవ్రంగా ఉగ్రవాదం ముప్పు బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి హసీనా

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే, ఏ విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో, చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని ఆమె హెచ్చరించారు. అయితే, తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టం చేశారు.

## 105 సార్లు విరాళాల చోరీ..!

### నగదు లెక్కింపు గదిలోనే అక్రమాలు రామమందిరం చోరీ కేసులో దర్యాప్తు సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందజేత

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కీలక విషయాలను గుర్తించింది. ఆలయంలోని నగదు లెక్కింపు గది నుంచి డబ్బును అనధికారికంగా తరలించడం లేదా దాచిపెట్టినట్లు 105 ఘటనలు గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. నగదు వ్యవహారంలో అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతుండగా, విలువైన వెండి వస్తువులు, ఇతర విరాళాల విషయంలో మాత్రం తనిఖీల్లో ఎలాంటి తేడాలు గుర్తించలేదని నివేదిక వెల్లడించింది. ఆలయంలోని యాత్రికుల సౌకర్య కేంద్రం (పీఎఫ్‌సీ)లో



ఉన్న నగదు లెక్కింపు గది, ఇతర డిజిటల్ ఆధారాలను సిట్ పరిశీలించింది. సీసీటీవీ ఫుటేజీ, ఇతర డేటా విశ్లేషణలో నగదు లెక్కింపు గది నుంచి అనధికారికంగా డబ్బు తీసుకెళ్లడం లేదా దాచిపెట్టడం జరిగినట్లు భావిస్తున్న 105 సందర్భాలు బయటపడినట్లు నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న మరికొందరి సహకారం ఉన్నట్లు కూడా వెల్లడైనట్లు సిట్ తెలిపింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను గుర్తించినట్లు స్పష్టం చేసింది. నిందితుల బ్యాంకు ఖాతాల్లో జమ అయిన వివరాలు, వాటిలో వివరణ లేని మొత్తాలు, అనుమానితంగా అక్రమంగా సంపాదించిన డబ్బును పెట్టుబడిగా పెట్టినట్లు భావిస్తున్న స్థిర, చరాస్తుల వివరాలను కూడా సిట్ సేకరించింది. నగదు అక్రమంగా మళ్లించినట్లు అనుమానిస్తున్న ప్రతి వ్యక్తికి సంబంధించిన అంశాలను సిట్ విడిగా పరిశీలించింది. వారి ద్వారా ఎంత మొత్తం దుర్వినియోగానికి గురై ఉండొచ్చన్న అంచనాలను కూడా నివేదికలో పొందుపరిచినట్లు సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. నగదు లెక్కింపు, నిర్వహణ జరుగుతున్న సమయంలోనే లెక్కింపు గదిలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని తెలిపింది. అక్రమ నగదు తరలింపు ఘటనల గుర్తింపుతో పాటు, సంబంధిత వ్యక్తులను గుర్తించడం, వారిని విచారించడం, అనుమానిత అక్రమ సొమ్ము ఎక్కడికి వెళ్లిందో గుర్తించడం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని సిట్ వెల్లడించింది. దర్యాప్తులో భాగంగా నిందితుల ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నారు. బ్యాంకు రికార్డులు, విరాళాలకు సంబంధించిన వివరాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలు, ఆర్థిక పత్రాలను పరస్పరం సరిపోల్చి చూస్తున్నట్లు సిట్ తెలిపింది. ఇప్పటివరకు 173 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు నివేదికలో వెల్లడించింది. వీరిలో రామమందిర ట్రస్ట్‌కు చెందిన అధికారులు, అకౌంటింగ్ సిబ్బంది, బ్యాంకు అధికారులు, భద్రతా సిబ్బంది, చార్టర్డ్ అకౌంటెంట్లు ఉన్నారు.

# ఎంజీఎం వద్ద హై టెన్షన్.. మాజీ ఎమ్మెల్యేకు గాయాలు..

**ఆస్పత్రిలోకి వెళ్లకుండా దాస్యం వినయ్‌భాస్కర్‌ను అడ్డుకున్న పోలీసులు..**

**పోలీసులతో తోపులాట.. కాలు, చేతికి గాయాలు..**

**ఎంజీఎంలోనే చికిత్స అందించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్..**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆస్పత్రిలోని సమస్యలు, ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాల నేపథ్యంలో పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను పోలీసులు ఆస్పత్రిలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో వినయ్‌భాస్కర్‌కు గాయాలైనట్లు ఆయన వర్గాలు తెలిపాయి. రోగులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంజీఎంకు చేరుకున్న వినయ్‌భాస్కర్‌ను ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం, అనంతరం తోపులాట చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఘటనలో వినయ్‌భాస్కర్ కాలు, చేతికి గాయాలై రక్తస్రావమైనట్లు ఆయన వర్గాలు పేర్కొన్నాయి.



**పోలీసులపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు:**

తనను పోలీసులు తోసివేయడంతో పాటు కడుపులో తన్నారని, చేతికి గాయమైందని వినయ్‌భాస్కర్ ఆరోపించినట్లు ఆయన వర్గాలు తెలిపాయి. తనకు ఎంజీఎంలోనే చికిత్స అందించాలని, ప్రైవేటు ఆస్పత్రికి తరలించవద్దని కోరినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసులు అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

**ఎంజీఎం సమస్యలపై ప్రశ్నలు:**

ఇటీవల ఎంజీఎం ఆరోగ్యశ్రీ వార్డులో పైకప్పు పెచ్చులు ఊడిపడటంతో పలువురు గాయపడిన ఘటన నేపథ్యంలో ఆస్పత్రి భవనాల భద్రత, నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



ఎంజీఎంలో బెడ్ల కొరత, మౌలిక వసతులు, అంబులెన్స్‌ల లభ్యత తదితర సమస్యలు ఉన్నాయని వినయ్‌భాస్కర్ ఆరోపించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పోలీసుల తీరుపై మహిళల మండిపాటు..:**

వినయ్‌భాస్కర్‌ను పోలీసులు అడ్డుకోవడంపై అక్కడ ఉన్న కొందరు మహిళలు కూడా పోలీసులను ప్రశ్నించినట్లు ఆయన వర్గాలు తెలిపాయి. ఆస్పత్రిలో తమకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన నాయకుడిని ఎందుకు అడ్డుకుంటున్నారని వారు ప్రశ్నించినట్లు పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్ లో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఉలిక్కి పడ్డారు. ఏసి రేడియేటర్ పేలడం, ఐదు రోజుల నవ జాత శిశువు అక్కడి కక్కడే మృతిచెందడం తీవ్ర కలక లం రేపింది. ఊపి రాడక మరో ముగ్గురు పరిస్థి తి విషమంగా మారడంతో వెంటనే సిబ్బంది అప్రమత్త మై వారందరినీ ఇతర చోటు కు తరలించి చికిత్సలు అం దించారు. అయినప్ప టికి ఇద్దరు మృతి చెందారు. మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఈ ఘటన



తెలు సుకున్న వెంటనే అదే అర్ధ రాత్రి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసిం గ్ రాథోడ్ సంఘటన స్థలా నికి చేరుకొని పరిస్థితిని స మీక్షించారు. పరిస్థితి ని పరిశీలించి నవజాత శిశు వులందరినీ ఆగది నుంచి ఖాళీ చేయించి ఇతర ప్రాం తానికి తరలించారు. ఈ ఘటన ఒక్కసారి అకస్మాత్తు గా జరగడంతో రోగులంత ఉక్కిరి బిక్కిరిగా పరుగులు తీశారు. తమ నవజాత శిశు వులను ఎత్తుకొని పరుగు లు తీశారు. మృతి చెందిన నవజాత శిశువు ఐదు రోజు ల ఇచ్చోడకు చెందిన శిశు వుగా ఆ స్పత్రి వర్గాలు పే ర్కొన్నాయి. మరో ఇద్దరు శిశువుల మృతి పై విచారణ జరుపుతున్నారు.ఈ ఘటన పై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్ లు ప్రకటించారు. ఘటనపై విచారణ మరింత వేగవం తం చేశారు. మరో ముగ్గురు శిశువుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో వారికి మెరుగైన చికిత్సలు అందిం చినా వారి ప్రాణాలు నిలువ లేక పోయాయి. మరో 22 మంది నవజాత శిశువులకు ఇతర ప్రాంతాల్లో చికిత్సలు అందిస్తున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్: ఘటనపై పూర్తిస్థాయి విచా రణ జరిపి నివేదిక సమర్పిం చాలని ఆదేశం**

అదిలాబాద్ రిమ్స్ ఘటన పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సీరియ స్ అయ్యారు. ఇంత పక డ్బందీ చర్యల మధ్య జరు గుతున్న ఈ చికిత్సలో ఈ విధంగా ఎందుకు జరి గింద ని రిమ్స్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమ్స్ లో జరిగే సంఘటనపై పూర్తిగా ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ఈ ఘట ణ పై సి ఎం ఆరా తీశారు. ఇదిలా ఉండగా ఈఘ టన పై పూర్తిస్థాయి విచారణ జ రిపి నివేదిక సమర్పించాల ని



తెలంగాణ రాష్ట్ర వైద్య ఆ రోగ్య శాఖ మంత్రి దా మోద ర రాజనర్సింహ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు లను ఆదేశించారు.

**రిమ్స్ ఆస్పత్రిని సందర్శిం చిన వైద్యారోగ్య శాఖ మం త్రి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఘటన తెలుసుకున్న తెలం గాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రా జ నర్సింహ మంగవారం ఉదయం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. ఘటణ జరిగిన గదులను ప రిశీలించి ఘటణ పై ఆరా తీశారు. ఆ సుపత్రి లో నవ జాత శిశువుల మృతి పై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సం బంధిత అధికారులను ఆదే శించారు.

## జూరాల సందర్శనకు వెళ్తున్న రాంచందర్‌రావు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

జలాశయం వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. దీంతో అక్కడ గందరగోళ వాతావరణం తలెత్తింది. జూరాల నుంచి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జూరాల సందర్శనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ప్రాజెక్టు వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అరెస్టు చేయడంతో గొడవ మరింత ముదిరింది. రాంచందర్‌రావు అరెస్టుకు నిరసనగా కాషాయం కార్యకర్తలు జడ్చర్ల జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రైతుల క్షేమం కోసం పాటుపడుతున్న తమను అరెస్టు చేయడాన్ని రాంచందర్ రావు, నేతలు తప్పుబట్టారు. అరెస్టుతో తమ లక్ష్యం ఆగదని పేర్కొన్నారు. ఈ క్రమంలో బీజేపీ శ్రేణులను ఎక్కడికక్కడ




పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రాజెక్టును సందర్శించేందుకు వెళ్తున్న జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డిని పోలీసులు ఉదయం 6 గంటలకు వారి నివాసం వద్ద గృహ నిర్బంధం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు, పార్టీ నేత వెంకటేశ్వర్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే పర్యటనలను అడ్డుకోవడం సరికాదని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను గృహనిర్బంధం చేయడంపై డీకే స్నిగ్ధారెడ్డి పోలీసుల తీరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నీళ్లు ఇవ్వరు నీళ్లు అడిగే వాళ్లను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పంటలను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయాలని ఆమె కోరారు. ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని, అక్కడి నుంచి ఒక 5 టీఎంసీలు దిగువ జూరాలకు విడుదల చేసుకుంటే ఇక్కడున్న రైతులకు సాగునీరు అందించవచ్చని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో సంప్రదింపులు చేసి నీటిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులకు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె అన్నారు. రాంచందర్‌రావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ నాయకుల హౌస్ అరెస్టులు దుర్మార్గమని చెప్పారు. జూరాల ప్రాజెక్టును సందర్శించి రైతులను కలిసేందుకు వెళ్తే తప్పేముందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా, నిర్బంధ పాలన నడుస్తోందా అని నిలదీశారు. రాంచందర్‌రావు సహా బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జూరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. తక్షణమే జూరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని సూచించారు.

# భారత్- ఒపెక్ చమురు బంధం బలోపేతం

### దిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు విజయవంతం పరస్పర సహకారానికి ఇరుదేశాల అంగీకారం!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): ప్రపంచంలోనే అతిపెద్ద చమురు వినియోగదారుల్లో మూడో స్థానంలో ఉన్న భారత్- పెట్రోలియం ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ (ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్) మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతమయ్యాయి. దిల్లీ వేదికగా మంగళవారం భారత్, ఒపెక్ కూటమి




మధ్య 7వ హై లెవల్ ఎనర్జీ డైలాగ్ (ఉన్నత స్థాయి ఇంధన చర్చలు) విజయవంతంగా ముగిసింది. ప్రపంచ చమురు మార్కెట్లో ఒకవైపు అనిశ్చితి, ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్న వేళ భారత్, ఒపెక్ మధ్య ఈ చర్చలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి భారత పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ, ఒపెక్ సెక్రటరీ జనరల్ హైథమ్ అల్ ఘైస్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ముఖ్యంగా చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రత, చమురు రంగంలో పెట్టుబడులు పెట్టడం వంటి అంశాల గురించి విస్తృతంగా చర్చించారు. పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అంగీకరించారు. భారత్ తన చమురు అవసరాల్లో ఏకంగా 88 శాతానికిపైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. దీంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు వంటివి భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలోనే భారత్, ఒపెక్ మధ్య పరస్పర సహకారం, సత్సంబంధాలు ఉన్నాయని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఒపెక్ ప్రధాన కార్యదర్శి అందిస్తున్న సహకారానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని హర్దీప్ సింగ్ పురీ పేర్కొన్నారు. రానున్న దశాబ్దాల్లో అంతర్జాతీయంగా ఇంధన వినియోగంలో, డిమాండ్ పెంచడంలో భారత్ కీలక శక్తిగా అవతరిస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇంధన రక్షణకు చమురు ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య నిరంతర చర్చలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ఇది ఇంధన రంగంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించడంతో పాటుగా ఇంధన భద్రతను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. అప్పుడే ఇంధన సరఫరాలో అంతరాయాలు ఉండవని తెలిపారు. మరోవైపు భారత్‌తో ఇంధన భాగస్వామ్యానికి ఒపెక్ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఒపెక్ సెక్రటరీ జనరల్ హైథమ్ తెలిపారు. భారత ఇంధన ప్రాధాన్యతలు, ఒపెక్ లక్ష్యాలకు చాలా దగ్గరగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రపంచ ఇంధన వ్యవస్థలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని, రానున్న దశాబ్దాల్లో భారత్ ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఒపెక్ కూటమి, భారత్ మధ్య ఈ ఎనర్జీ డైలాగ్ 11 సంవత్సరాలుగా కొనసాగుతోందని హైథమ్ అల్ ఘైస్ గుర్తు చేశారు.

ప్రపంచంలో పుట్టుకొస్తున్న సవాళ్లను పరిష్కరించడానికి భారత్ ఎప్పుడూ దౌత్య మార్గంలో పయనిస్తుందని, చర్చల కోసమే నిరంతరం ప్రోత్సహించడం సంతోషకరమని వ్యాఖ్యానించారు. భారత్- ఒపెక్ మధ్య ఎనర్జీ డైలాగ్‌ను (ఇంధన చర్చలు) తొలిసారి 2015లో దిల్లీలో ప్రారంభించారు. అప్పటి నుంచి ఉన్నత స్థాయిలో సమావేశాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారుల సమాఖ్యకు, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశమైన భారత్‌కు మధ్య సమన్వయం కోసం ఇదో చక్కటి వేదికగా పనిచేస్తోంది. ప్రస్తుతం అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొనగా చమురు మార్కెట్ స్తంభించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సప్లై చెయిన్‌లో అంతరాయాలు, పెరుగుతున్న డిమాండ్ వంటి ఎన్నో అంశాలు ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు చమురు సరఫరాను మెరుగుపర్చడం, భద్రత కోసం సకాలంలో పెట్టుబడులు కూడా అవసరమని భారత్, ఒపెక్ అభిప్రాయపడ్డాయి. ఇక ప్రస్తుత 7వ విడత చర్చలు విజయవంతం కావడంతో తదుపరి 8వ ఉన్నత స్థాయి సమావేశాన్ని ఆస్ట్రియాలోని వియన్నాలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇంకా సమావేశానికి సంబంధించి తేదీలు ఖరారు చేయలేదు. వియన్నాలోనే ఒపెక్ ప్రధాన కార్యాలయం ఉంది.

## గూగుల్‌కు భారీ షాక్..

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి): టెక్ దిగ్గజం గూగుల్‌కు ఐర్లాండ్ డేటా ప్రొటెక్షన్ కమిషన్ (డీపీసీ) భారీ షాక్ ఇచ్చింది. యూజర్ల లొకేషన్ డేటాను నిర్వహించిన విధానంలో యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) నిబంధనలను ఉల్లంఘించినందుకు ఏకంగా 403 మిలియన్ యూరోల (సుమారు రూ.3,700 కోట్లు) జరిమానా విధించింది. ఈ మేరకు సెప్టెంబరు 21న డీపీసీ అధికారికంగా ప్రకటించింది. 2018 మే 25 నుంచి 2020 ఫిబ్రవరి 4 మధ్య కాలంలో గూగుల్ తన యూజర్ల లొకేషన్ డేటాను ప్రాసెస్ చేసిన విధానం పారదర్శకంగా, చట్టబద్ధంగా లేదని డీపీసీ తన దర్యాప్తులో తేల్చింది. ముఖ్యంగా 'వెబ్ అండ్ యాప్ యాక్టివిటీ', 'లొకేషన్ హిస్టరీ', ఆండ్రాయిడ్‌లోని 'లొకేషన్ యాక్యురసీ' వంటి ఫీచర్ల ద్వారా సేకరించిన డేటాను ప్రకటనలు, యూజర్ల ఆసక్తులను అంచనా వేయడానికి వాడుతున్నారనే విషయం వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయలేదని కమిషన్ పేర్కొంది. అంతేకాకుండా, అవసరమైన దానికంటే ఎక్కువ కాలం డేటాను నిల్వ చేశారని ఆరోపించింది. ఈ జరిమానాతో పాటు, తమ లొకేషన్ డేటా ప్రాసెసింగ్ విధానాలను ఆరు నెలల్లోగా జీడీపీఆర్ నిబంధనలకు అనుగుణంగా మార్చుకోవాలని గూగుల్‌ను డీపీసీ ఆదేశించింది. ఐర్లాండ్ డేటా కమిషన్ ఇప్పటివరకు విధించిన జరిమానాల్లో ఇది నాలుగో అతిపెద్దది. ప్రస్తుతం గూగుల్‌పై మరో మూడు ప్రైవసీ ఉల్లంఘనలకు సంబంధించిన దర్యాప్తులు చివరి దశలో ఉన్నాయని కూడా కమిషన్ వెల్లడించింది. ఈ తీర్పుపై గూగుల్ స్పందించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967